**చెవిరెడ్డికి ఇంటి భోజనం అవసరం లేదు...**

విజయవాడ ఏసీబీ కోర్టులో మంగళవారం పలు కీలక పిటిషన్లపై విచారణ జరిగింది. విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వైసీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు తమకు ఇంటి భోజనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విజయవాడ జిల్లా జైలు సూపరింటెండెంట్ ఇర్ఫాన్ ఖాన్ నిన్న కౌంటర్ దాఖలు చేస్తూ, ఖైదీలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, ఇంటి నుంచి భోజనం అవసరం లేదని కోర్టుకు వివరించారు.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**నడిరోడ్డుపై ఆగిపోయిన కారు..**

కుటుంబంతో కలిసి గుడికి వెళ్లి వస్తుండగా కారు మొరాయించడంతో కిందకు దిగి సాయం కోసం చూస్తున్న మహిళను ఓ బొలెరో వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో గాల్లోకి ఎగిరిపడ్డ బాధితురాలు అక్కడికక్కడే మరణించింది. హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో ఆదివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన జరిగిన తీరును గమనించిన పోలీసులు..


సూర్యాపేట | గురువారం | 27-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:104 | పేజీలు: 4 | వెల: రూ.1/-





### ప్రేమకు అడ్డొస్తుందని ప్రియుడితో కలిసి

# అంజలి హత్య

**ముగ్గురు నిందితులపై హత్యానేరం కింద కేసు, రిమాండ్**

- జీడిమెట్ల అంజలి హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు
- - కన్న కూతురే ప్రియుడు, అతని తమ్ముడితో కలిసి తల్లిని హత్య
- ప్రేమ వ్యవహారానికి అడ్డు వస్తుందనే కక్షతో దారుణం
- ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన డీజే ఆపరేటర్‌తో బాలిక ప్రేమ




# భారత్‌తో చర్చలకు సిద్ధం...

- సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో టెలిఫోన్ సంభాషణ
- వివిధ అంశాలపై చర్చించడానికి పాక్ సుముఖంగా ఉందన్న షరీఫ్
- ఉగ్రవాదాన్ని నిర్మూలించే వరకు పాకిస్థాన్‌తో చర్చలు ఉండవన్న భారత్

### ఎమర్జెన్సీ పాలన

# చీకటి అధ్యాయం...

"ప్రజాస్వామ్యానికి పాతరేసి, నియంతృత్వం రాజ్యమేలిన రోజు దేశమంతా అధికార దాహమనే చీకటితో నిండిన రోజు : కేంద్రమంత్రి బండి సంజయ్




### గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో

# నిర్వహించాలి

- 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలి

-ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మాధవీదేవి తీర్పు

- జర్వేషన్లను అమలు చేసేందుకు 30 రోజుల సమయం కావాలన్న రాష్ట్ర ప్రభుత్వం







### ఎమర్జెన్సీ పాలన దేశానికి

# మాయని మచ్చ..

**- ఎమర్జెన్సీ చీకటి ఘట్టం, ఏ భారతీయుడూ మర్చిపోడు**

- ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు
- 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ
- నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ
- ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,జూన్25,(నిజం చెప్తుతాం) భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు.ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు.

### బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ ప్రచారాలు

# పూర్తిగా అవాస్తవం

- బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ ప్రచారాలు పూర్తిగా అవాస్తవమన్న టీపీసీసీ చీఫ్
- గత ప్రభుత్వం ఎన్నికల కోసమే పథకాలు తెచ్చిందని వ్యాఖ్య
- పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధిని 18 నెలల్లోనే చేసి చూపించామన్న టీపీసీసీ చీఫ్
- కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని వెల్లడి
- గోదావరి-బనకచర్ల అంశంపై సమగ్ర అధ్యయనం తర్వాతే నిర్ణయం




హైదరాబాద్,జూన్25,(నిజం చెప్తుతాం) బీఆర్ఎస్ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎంతమాత్రం విశ్వసించవద్దని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు."కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో సాగుతున్న సామాజిక న్యాయం మరే ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పథకాలను ప్రవేశపెట్టింది.

### కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలు

# సంస్కారహీనం





రైతు భరోసా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని, తెలంగాణకు జరుగుతున్న ద్రోహాన్ని గణాంకాలతో సహా నిరూపిస్తానని 'ఎక్స్' వేదికగా సవాల్ విసిరారు.

- రాహుల్ గాంధీ కూడా రావణాసురుడేనా?: రేవంత్ కు హరీశ్ ప్రశ్న
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమంటూ హరీశ్ సవాల్
- గెలుపుపై భరోసా లేకే రైతు భరోసా అంటున్నారని ఆరోపణ
- సంస్కారం లేని విధంగా మాట్లాడి తన చిల్లర బుద్ధిని మరోసారి ప్రదర్శించారు
- కేసీఆర్ పాలనలోని అద్భుత ప్రగతిని తక్కువ చేసి చూపి రాష్ట్ర ప్రజలను అవమానించారు
- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

### కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని


# పోస్టుకార్డు ఉద్యమం




- ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు రావాలని రేవంత్ కు కవిత సవాల్
- మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ
- గోదావరి జలాలను చంద్రబాబుకు రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ
- కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు: కవిత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్

### తెలంగాణలో మూడు రోజులు

# వర్ష సూచన




హైదరాబాద్,జూన్25,(నిజం చెప్తుతాం) తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. రానున్న 24 గంటల్లో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

- వాయువ్య బంగాళాఖాతంలో 24 గంటల్లో అల్పపీడనం
- నేడు ఐదు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వానలు
- గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- సంబంధిత జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు, ఐదు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరిక

## మర్జెన్సీ పాలన చీకటి అధ్యాయం

హైదరాబాద్: ఎమర్జెన్సీ పాలన చీకటి అధ్యాయం దేశానికి మాయని మచ్చ అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా నాటి పరిస్థితులపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రజాస్వామ్యానికి పాతరేసి, నియంతృత్వం రాజ్యమేలిన రోజు దేశమంతా అధికార దాహమనే చీకటితో నిండిన రోజు స్వాతంత్ర్యన్ని కాలరాసి, రాక్షసత్వం రాజ్యమేలిన రోజు వ్యక్తి స్వేచ్ఛకు సమాధి కట్టి రాజ్యాంగాన్ని పరిహసించిన రోజు కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీ భారతదేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా ౧ మిగిల్సిన దుర్దినం ఎమర్జెన్సీని ఎత్తివేసేందుకు పాటుపడి, రాజ్యాంగ విలువలను కాపాడానికి జైళ్లలో మగ్గిన ఎందరో మహనీయుల సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ఎమర్జెన్సీ పాలన దేశానికి మాయని మచ్చ

ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు.ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు.ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

## బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ ప్రచారాలు పూర్తిగా అవాస్తవమన్న టీపీసీసీ చీఫ్

బీఆర్ఎస్ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎంతమాత్రం విశ్వసించవద్దని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు."కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో సాగుతున్న సామాజిక న్యాయం మరే ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పథకాలను ప్రవేశపెట్టింది. దీనికి నిదర్శనమే హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో హడావుడిగా దళితబంధు పథకాన్ని తీసుకురావడం" అని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన అందిస్తోందని, దీనిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో కట్టుకథలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే, కేవలం 18 నెలల తమ కాంగ్రెస్ పాలనలోనే ఎక్కువ అభివృద్ధి చేసి చూపించామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. "పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటో, వారి పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో ప్రజలందరికీ బాగా తెలుసు. రాష్ట్ర ప్రజల అవసరాలను, రాష్ట్ర హక్కులను గత ప్రభుత్వం పూర్తిగా తాకట్టుపెట్టింది" అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై తమ ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందని, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే దీనిపై ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు వాస్తవాలు వివరించి, భారాస చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## రాహుల్ గాంధీ కూడా రావణాసురుడేనా?: రేవంత్ కు హరీశ్ ప్రశ్న

రైతు భరోసా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని, తెలంగాణకు జరుగుతున్న ద్రోహాన్ని గణాంకాలతో సహా నిరూపిస్తానని 'ఎక్స్' వేదికగా సవాల్ విసిరారు.ప్రభుత్వ కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంస్కారం లేని విధంగా మాట్లాడి తన చిల్లర బుద్ధిని మరోసారి ప్రదర్శించారని హరీశ్‌రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలోని అద్భుత ప్రగతిని తక్కువ చేసి చూపి రాష్ట్ర ప్రజలను అవమానించారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై భరోసా లేకనే విధిలేని పరిస్థితుల్లో రైతుభరోసా వేస్తున్నారని, లక్ష కోట్లు కూడా ఖర్చుకాని కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందనడం ప్రపంచం నవ్విపోతోందని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలి: హైకోర్టు



హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మాధవీదేవి ఇవాళ తీర్పు వెలువరించారు.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్పై సోమవారం విచారణచేపట్టిన జస్టిస్ టి. మాధవిదేవి ఇవాళ తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదుల వాదనలు వినిపించారు. "గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు.రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి" అని కోరారు.ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రానాఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నిక నిర్వహణకు ఆమోదం తెలిపాక ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున. ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ, రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని పోస్టుకార్డు ఉద్యమం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరు, మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి ఆమె శ్రీకారం చుట్టారు.గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత స్పందిస్తూ... "యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలైన కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు.చంద్రబాబును రేవంత్ పిలిచి హైదరాబాద్ బిర్యానీ తినిపించి, గోదావరి నీళ్లను కానుకగా ఇచ్చారని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ సంతకంతో కూడిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారని కవిత గుర్తు చేశారు. సోనియా గాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల మొత్తాన్ని పెంచేలా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వేలాది పోస్టుకార్డులను సోనియా గాంధీకి పంపుతున్నామని తెలిపారు."కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలకు




పెంచుతామన్న హామీని విస్మరించారు. వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకుండా మోసం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది?" అని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ హామీలన్నింటినీ తక్షణమే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని కవిత పేర్కొన్నారు.

# ప్రేమకు అడ్డొస్తుందని ప్రియుడితో కలిసి తల్లిని చంపిన కన్న కూతురు

హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన అంజలి హత్య కేసును పోలీసులు కేవలం 24 గంటల్లో ఛేదించారు. ప్రేమ వ్యవహారానికి అడ్డు వస్తోందన్న కారణంతో పదో తరగతి చదువుతున్న కుమార్తె, ఆమె ప్రియుడు, అతని సోదరుడితో కలిసి తల్లిని దారుణంగా హత్య చేసిందని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన బుధవారం బాలానగర్‌లోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు.డీసీపీ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు అంజలి (39) కుమార్తె (మైనర్) కొంతకాలంగా శివ (19) అనే యువకుడితో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తోంది. శివ డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడని, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బాలికకు పరిచయమయ్యాడని పోలీసులు తెలిపారు. వీరి ప్రేమ వ్యవహారాన్ని తల్లి అంజలి వ్యతిరేకిస్తూ వచ్చింది. ఈ క్రమంలో కొన్ని నెలలుగా తల్లికూతుళ్ల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. తన ప్రేమకు తల్లి అడ్డుగా ఉందని భావించిన బాలిక, ఆమెను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది.ఈ నెల 19న బాలిక ఇంట్లోంచి వెళ్లిపోవడంతో, ఆందోళన చెందిన తల్లి అంజలి 20వ తేదీన జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కిడ్నాప్ కేసు పెట్టారు. అయితే, బాలిక అదే రోజు (20వ తేదీ) రాత్రి ఇంటికి తిరిగి వచ్చింది. అనంతరం, ఈ నెల 23న షాపూర్‌నగర్‌లోని వారి ఇంట్లో అంజలి పూజ చేసుకుంటున్న సమయంలో, బాలిక తన ప్రియుడు శివ, అతని తమ్ముడితో కలిసి పథకం ప్రకారం దాడి చేసింది. చున్నీతో అంజలి గొంతు నులిమి, తలపై బలంగా కొట్టి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని డీసీపీ వివరించారు."ప్రేమ వ్యవహారానికి అడ్డు వస్తుందనే ఉద్దేశంతోనే తల్లిని హత్య చేసినట్లు నిందితురాలైన బాలిక విచారణలో అంగీకరించింది. ముగ్గురు నిందితులపై హత్యానేరం కింద

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు, ఐదు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరిక

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. రానున్న 24 గంటల్లో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.వాతావరణ శాఖ అందించిన సమాచారం ప్రకారం, ఈ అల్పపీడనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే సూచనలున్నాయి. ముఖ్యంగా, ఈ రోజు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపింది. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది.భారీ వర్ష సూచన నేపథ్యంలో పైన పేర్కొన్న ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది.

## భారత్‌తో చర్చలకు సిద్ధం

ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు.సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్ముకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది.పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.

## ప్రభుత్వం నియంతగా మారితే.. ప్రజలే దాన్ని పడగొడతారు: అమిత్ షా

కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో పత్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు.అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటితరానికి తెలియజేయడానికి భాజపా ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. తద్వారా కాంగ్రెస్ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు.

# ఆలేరులో కామ్రేడ్ రాజ్ సింగ్ సంతాప సభ

**- ఘనంగా విప్లవ జోహార్లు అర్పించిన ఐ ఎఫ్ టి యు, ప్రజా సంఘాల నాయకులు...**

ఆలేరు జూన్ 25 (నిజం చెపుతాం)కామ్రేడ్ రాజ్ సింగ్ ఐ.ఎఫ్ టి.యు జాతీయ కమిటీ సభ్యులు పంజాబ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజ్ సింగ్ స్వరాష్ట్రమైన పంజాబ్ లో జూన్ 23 న అనారోగ్యంతో అమరులయ్యారు. రివిజనిస్టు,సంస్కరణవాద రాజకీయాలకు ప్రత్యామ్నాయం విప్లవ కార్మిక సంఘమేనని అందుకు ఐ.ఎఫ్.టి.యు ను 1978 గౌహతిలో స్థాపించిన నాయకులలో కామ్రేడ్ రాజ్ సింగ్ ఒకరుగా ఉన్నారు. పంజాబ్ రాష్ట్రంలో భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ముఖ్యంగా,బీఓసీ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు కు కార్మికుల చెమట చుక్కల (సెస్సు) ద్వారా జమ అవుతున్న కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు ఇతర అవసరాలకు కాకుండా కార్మిక సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని,వారి పిల్లల చదువులకు,పెళ్లిళ్లకు,కాన్పులకు,ప్రమాదం శాత్తున,సహజ మరణం చెందిన కార్మిక కుటుంబాలకు సంక్షేమం కోసమే బోర్డ్ డబ్బులను ఖర్చు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున పోరాటాలను నిర్మించి,బీఓసీ కార్మికులకు లక్షల రూపాయలను అందే విధంగా పోరాడిన గొప్ప విప్లవ కార్మిక వర్గ నాయకుడు కామ్రేడ్



రాజ్ సింగ్ అని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ కొనియాడారు. కామ్రేడ్ రాజ్ సింగ్ కార్మిక,ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను ముఖ్యంగా రైతులకు వ్యతిరేకమైన 3 రైతు చట్టాలను,4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాడని జనార్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు యెలగంధుల సిద్దులు,వడ్డేపల్లి బాలరాజు,సుంచు రాములు,ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్,బేజాడి కుమార్,ఆర్.సీత,చిర బోయిన రాజయ్య,మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య,వంగాల నర్సింహారెడ్డి,ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష పోలీస్ కళాబృందం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో సామాజిక అవగాహన కార్యక్రమం...

**- విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి.**

**- జిల్లా పోలీస్ బృందం**

జడ్చర్ల మే 25, (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖకు సౌజన్యంతో సురక్ష పోలీస్ కళాబృందం వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థులకు సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవాలన్నారు. మాదకద్రవ్యాల నిరోధక చట్టం, వివిధ చట్టాల ప్రాముఖ్యత, సెల్‌ఫోన్ వినియోగం, సైబర్ క్రైమ్, క్రమశిక్షణ మరియు భవిష్యత్ లక్ష్యాలపై ముఖ్య అంశాలను వివరించారు. విద్యార్థులు చట్టాలను గౌరవించడం, మాదకద్రవ్యాల దూరంగా ఉండటం, సెల్‌ఫోన్లను సక్రమంగా వినియోగించడం, సైబర్ మోసాల నుండి రక్షణ పొందే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులకే మంచి భవిష్యత్తు ఉంటుందని పోలీసులు తెలియజేశారు. విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకుని, ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా శ్రద్ధ




వహించాలని సూచించారు. ఏఎస్ఐ విష్ణు పోలీస్ కళాబృందం రాములు వరప్రసాద్ జగదీష్ శివరాములు బాల్ రాజ్ కృష్ణయ్య ఉపాధ్యాయులు షహీనా పర్వీన్, కృష్ణయ్య, అమరేందర్ రెడ్డి, ఉమాదేవి, స్లీవారెడ్డి, శశిధర్, అనసూయ, కర్ణాకర్, గోవర్ధన్, శ్రీనివాసులుశెట్టి, ఆంజనేయులు, మల్లికార్జున్, కృష్ణ, అంజలీదేవి, తాహేర్, రవికుమార్, అశోక్, స్ఫూర్తి, లావణ్య మరియు విద్యార్థులు పోలీస్ శాఖ అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ప్రజా నాట్యమండలి సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 25(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రజానాట్యమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశ అధ్యక్షులు పిట్టల శంకర్ ఈ సమావేశానికి తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజా నాట్యమండలి రాష్ట్ర స్థాయిలో 30వ తారీఖు నాడు హైదరాబాదులో జరుగు సదస్సుకు కవులు కళాకారులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గత ప్రభుత్వం కళాకారులకు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని కళాకారులను ఆదుకోలేదని అనేక వాగ్దానాలు చేసి కళాకారుల ఆశయాలను తుంగలో తొక్కారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి19 నెలలు దాటుతున్న ఇప్పటికైనా కళాకారులకు ఉద్యోగాలు ఉపాధి గుర్తింపు కార్డులు రవాణా చార్జీలు ఏర్పాటు చెయ్యాలి కళాకారులను ఆదుకోవాలి అని పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క




వెంకటేష్ మాట్లాడుతూ...యాదాద్రి జిల్లాలో కవులు కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పోతు ప్రవీణ్,కట్ల యాదగిరి,ఇంజా హేమలత,మూల పోచయ్య,చౌదరి రాజప్ప, రాములు,సరిత,లక్ష్మి,యాదమ్మ,అన్యమైన వెంకటేశం,సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# జోగ్రామ్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృతంగా దర్తి జన జాతీయ గ్రామసభలు.

గార్ల, జూన్ 25, నిజం న్యూస్: - జూన్ 25 న గార్ల మండలం సీతంపేట క్లస్టర్ నందు భారత ప్రభుత్వంలోని 17 మంత్రిత్వ శాఖలు ద్వార 25 రకాలైన పథకాలు గురించి గిరిజన జాతుల వారికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ ద్వారా ధర్తీ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అబియన్ అవగాహన కార్యక్రమంలో జూన్ 15 నుండి 30 తారీఖు వరకు బంజారా సేవాసమితి ద్వారా గిరిజనులకు అవగాహన సదస్సు, గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగింది. సీతంపేట మరియు అంకన్న గూడెం లోని ప్రజలు ఈరోజు జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశాలు వాటి వలన గిరిజనులకు కలిగే ఉపయోగాలు గురించి బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ జోగ్రామ్ తేజావత్, మరియు సేన, మేనేజర్ ఈ పథకాల గురించి వివరించడం జరిగింది. గ్రామ కమిటీ ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. వ్యక్తిగతంగా




ఒక్కొక్కరిని ప్రధాన సమస్యల పై జోగు రామ్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. నీరు, రోడ్ మరియు రేషన్ కార్డ్స్ ఆరోగ్య, సమస్యల పై ప్రత్యేకించి తెలిపారు.

# అన్ని అత్యవసర పరికరాలు అందుబాటులో ఉండాలి

**- అత్యవసర వాహనాల తనిఖీల్లో క్వాలిటీ కంట్రోలర్ కిషోర్.**

ఏటూరు నాగారం (ములుగు) జూన్ 25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన వెంటనే గుర్తుకు వచ్చేది ఆపద్బాంధవు అంబులెన్స్ అని అత్యవసర సేవలు బాధితులకు ప్రథమ చికిత్స అందించే పరికరాలు మందులు ప్రాణవాయువు ఆక్సిజన్ అన్ని ఎప్పటికప్పుడు అందుబాటులోఉంచుకోవాలని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ క్వాలిటీ కంట్రోలర్ కిషోర్ 108,102 బుధవారం రోజున ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన వాహన తనిఖీల్లో సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 102 108 వాహనాల్లో ఉన్న అన్ని పరికరాలను పరిశీలించి కాలం చెల్లిన మందులను ముంచుకోరాదని బాధితుల నుండి సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న అనంతరం కావలసిన ప్రథమ చికిత్స అందించాలని సూచించారు.



అలాగే వాహనాల రికార్డ్స్ ని పరిశీలించి పైలెట్లు అందరూ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని మెడికల్ టెక్నీషియన్ లందరికీ ప్రథమ చికిత్సలు అందించే మందులు అన్ని పరికరాలు ఎల్లవేళలా వర్కింగ్ కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు.

# ఒకరోజు టూర్ ప్యాకేజీ.. ప్రత్యేక బస్సులు

రామగుండం ఆర్ సి, జూన్ 25, (నిజం న్యూస్) గోదావరిఖని డిపో మేనేజర్ ఎం నాగభూషణంతేదీ: 27 జూన్ 2025 రోజున,విసి అండ్ ఎండి ఆదేశానుసారం ప్రత్యేక ఒకరోజు టూర్ ప్యాకేజీ గోదావరిఖని డిపో నుంచి, నడపబడుచున్నది. ఇందులో భాగంగా.. ఒక సూపర్ లగ్జరీ మరియు ఒక రాజధాని బస్సు ఉదయం 5.00 గంటలకు బయలుదేరి, యాదగిరిగుట్ట,స్వర్ణగిరి మందిరాలను దర్శనం చేయించుకుని తిరిగి రాత్రి 10 గంటలకు గోదావరిఖని



చేరుతుంది. ఈ సర్వీస్ లకు చార్జీ సూపర్ లగ్జరీకి 1100 రూ.మరియు రాజధానికి 1400 రూ.గా.. నిర్ణయించబడినది. కావున తమరు అందరు కూడా మీ బంధువులకు మీ స్నేహితులకు, ఇరుగుపొరుగు వారికి ఈ సమాచారాన్ని చేరవేసి ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని స్వామివారి కృపకు పాత్రులవాలని ఆశిస్తున్నాము. మరిన్ని వివరాలకు 7382847427, 7013504982 నంబర్ ను సంప్రదించండి.

# రామచంద్రాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్






**-పలువురి పై కేసు నమోదు**

**-ఎస్సై తిరుపతి.**

బయ్యారం:జూన్.25.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా డిఎస్పి తిరుపతి రావు ,సిఐ రవికుమార్ సూచనల మేరకు బుధవారం ఉదయం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎస్సై తిరుపతి ఆద్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. చట్ట విరుద్ధంగా 7000 రూపాయలు విలువ గల మద్యం,5000 రూపాయల విలువ గల గుట్కా పాకెట్స్,10 లీటర్లు గుడుంబా,500 లీటర్లు బెల్లం పానకం పట్టుకొని నలుగురి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తేలిపారు. సరైన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని,ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, గురించి గ్రామస్థులకు అవగాహనా కల్పించి ప్రభుత్వ నిషేధిత గుడుంబా, గంజాయి,గుట్కా, నల్లబెల్లం,గుడుంబా తయారి పై దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఆర్ఎస్ఐ పుల్లారావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్






మహబూబాబాద్,జూన్, 25, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బుధవారం బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన నామలపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. విడతల్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం సహాయం అందుతుందని అన్నారు త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం సూచించిన విధంగా జిల్లాలో ప్రత్యేక నోడల్ అధికారులను నియమించి ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చిన ఐ టి డి ఏ, పట్టణ గ్రామలాల దరఖాస్తుల లబ్ధిదారులకు 85 శాతం గ్రౌండ్లో పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయడం జరిగిందని, ప్రొసీడింగ్ కాపీలను కూడా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు మహిళ సంఘాలలో సభ్యులుగా ఉన్న వారికి నిర్మాణం నిమిత్తం బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాదులకు సంబందించిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, డాక్టర్ విజయ్, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల డబ్బు దుర్వినియోగానికి పాల్పడిన పోస్టు మాష్టర్ అరెస్ట్

చందుర్తి జూన్ 25(నిజం న్యూస్): ఎండి సఫియుద్దీన్, జగిత్యాల వెస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేయుచున్న అదికారి ఇచ్చిన ధరఖాస్తు ప్రకారం, మల్యాల బ్రాంచ్ ఆఫీస్ లోని అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శ్రీ ఎండి షరీఫ్ పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలోని. 50,600 రూపాయల మొత్తాన్ని తన స్వంతానికి పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని దుర్వినియోగం చేయడంపై చందుర్తి మండలం మల్యాల గ్రామస్తుల నుండి మౌనిక ఫిర్యాదులు అందాయి. దీనిపై విచారణ జరిపేందుకు సబ్ డివిషన్లోని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ తేదీ 29-8-20 24 మల్యాల బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను సందర్శించినారు. ఖాతాలోని మొత్తాన్ని దుర్వినియోగం చేసిన కేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో ఇప్పటివరకు మోసం చేయబడిన మొత్తం రూపాయలు 50 వేల



600గా తేలింది. ఖాతా నెంబర్ వారిగా మోసం చేయబడిన మొత్తం వివరాలు కొందూరి గ్రీష్మ కొండూరు మల్లేశం లత అనుశ్రీ స్వప్న శైలజ శ్రావ్య అద్రిక్క అను వారి ఖాతా నుండి డబ్బు పోయినది. కేసు దర్యాప్తు అనంతరం బాధితుల స్టేట్మెంట్స్ రికార్డు తరువాత నేరం రుజువు కావడంతో బుధవారం రోజు నిందితుడుని అరెస్టు చేయడం జరిగింది.

# వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళ

చందుర్తి జూన్ 25(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కొలుకుల లక్ష్మి గత కొద్దిరోజులుగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న లక్ష్మీ. తెల్లవారుజామున వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి. క్యాన్సర్ బారిన పడ్డ లక్ష్మి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు బంధువులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కోడలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



# మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు పరీక్ష నిర్వహణ

**- విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలి**



చందుర్తి జూన్ 25(నిజం న్యూస్):మాదక ద్రవ్యాలా దుర్వినియోగంఅక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు చందుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే చిత్రలేఖనం పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర రమేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థి దశ నుండి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కలిగి ఉంటే వాటి జోలికి వెళ్లకుండా వారితో పాటు వారి చుట్టుప్రక్కల వున్నవారికి కూడా అవగాహన కలిపిస్తారు తద్వారా ప్రతీ ఒక్కరికి అవగాహన ఏర్పడుతుంది. మాదక దృవ్యాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వెలిదండి శివ అనే వ్యక్తి మృతి



నేరేడుచర్ల,జూన్(నిజం చెపుతాం న్యూస్):వెలిదండి శివ %తా/శీ% కోటయ్య, వయసు 45 సంవత్సరాలు, కులం -మున్నూరు కాపు, వృత్తి -లారీ డ్రైవర్, నివాసం దామరచర్ల గ్రామం, మండలం, నల్గొండ జిల్లా అనే అతను ఈరోజు తేదీ 25 -06-2025 బుధవారం రోజున ఉదయం అందాజ 06-30 గంటల సమయంలో తన గ్రామం నుండి తన అత్తగారి గ్రామమైన సర్వారం, మండలం గరిడేపల్లికి తన మోటార్ సైకిల్ %ూా 24ూజ% 4151 గల దానిపై వెళుతుండగా మార్గమధ్యలో నేరేడుచర్ల లోని గవర్నమెంట్ కాలేజీ వద్దకు చేరుకోగానే హుజూర్నగర్ వైపు నుండి వస్తున్న లారీ నెంబర్ %ూా 29దీ% 2585 గల లారీ యొక్క డ్రైవరు ధరావత్ హేమ కుమార్ గ్రామం పచ్చానాయక్ తండా, చివెంల మండలం అనే అతను లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి శివ నడుపుతున్న మోటార్ సైకిల్ కు ఎదురుగా టక్కరి ఇవ్వగా శివకు కుడికాలకు, ఇతర చోట్ల గాయాలు అయినాయి. వెంటనే మిర్యాలగూడ లోని ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించగా అతను చికిత్స పొందుతూ 8-00 గంటల సమయంలో మరణించినాడు. శివయొక్క భార్య వెలదండి రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.ఏ.రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నేరేడుచర్ల వారు సమావేశంలో తెలిపారు.

# చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమం





చౌటుప్పల్,జూన్25 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బుధవారం రోజున అమావాస్య సందర్భంగా బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచికంటి భాస్కర్ గుప్తా హాజరై తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచికంటి భాస్కర్ గుప్త మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండల ఆర్యవైశ్యులందరూ కలసి ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, నాంపల్లి శ్రీనివాస్, తడకమళ్ళ శ్రీనివాస్,రామిశెట్టి ప్రభాకర్,దాచేపల్లి శ్రీనివాస్,రామ్మెట్టి ప్రభాకర్,దాచేపల్లి రాజు దాచేపల్లి విజయ్,ఊర కృష్ణమూర్తి,కామిశెట్టి వెంకటేశ్వర్లు,శోభన్ బాబు,నీలా రమేష్,చెరుకు అశోక్,తాడిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటయ్య,కటకం ప్రశాంత్,వెంకన్న,రవి జువెలరీ సముద్రాల సత్యనారాయణ, చంద్రయ్య,వెంకటేష్, సీతారాములు,శీను, అశోక్,భాస్కర్,విజయ్, సత్యనారాయణ, రాంబాబు,దాచేపల్లి రావు,దేపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ మార్పిడి ముఠా అరెస్ట్...

**- కోదాడ లో కిడ్నీ రాకెట్ కలకలం-**
**- కిడ్నీ రాకెట్ లో అరుగురి నిందితుల అరెస్ట్-**
**- ఏడు సెల్ ఫోన్ లు,ఆరు నకిలీ రబ్బర్ స్టాంప్ లు,ఒక ఇంక్ పాడ్ స్వాధీనం-**



కోదాడ, జూన్ 25( నిజం చెపుతాం )కోదాడలో కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్ కలవరం సృష్టిస్తోంది.కిడ్నీ అవసరం ఉన్న వారి దగ్గర నుండి డబ్బులు దండుకుంటూ కిడ్నీ రాకెట్ నడుపుతున్నారు. అందుకోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నారు.కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయి అని డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణం లోని డి ఎస్ పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలుపుతూ నిందితులు విజయవాడ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన కడుపూరి తాతారావు(40),కొండం రమాదేవి(32),బొందిలి పృద్వీరాజు(39),కొడాలి బాబూరావు(54),కందుకూరి విష్ణు(24),మహమ్మద్ సర్దార్(36) ఇంకా నలుగురు మొత్తం పది మంది నిందితులు ఒక ముఠాగా ఏర్పడి విజయవాడ లో గల కిడ్నీ డయాలసిస్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ కిడ్నీ భాదితులతో పరిచయం పెంచుకొని కిడ్నీ మార్పిడి చికిత్స చేయిస్తామని బాదితుల దగ్గర పెద్ద మొత్తములో డబ్బు తీసుకొని, కిడ్నీ మార్పిడి చికిత్స కు అవసరమైన క్లియరెన్స్ సర్టిఫికెట్ లు ఫోర్జరీ సంతకాలతో తయారు చేసి, బ్లడ్ శాంపిల్స్ మార్చి,డి ఎన్ ఏ కలిసే విధముగా రిపోర్ట్ తెప్పించుకొని, ఆపరేషన్ కు బాదితుణ్ణి, కిడ్నీ డోనార్ ను తయారు చేసి, హాస్పిటల్ లో ఆపరేషన్ ఫీజు కట్టకుండా వెళ్ళిపోయి అట్టి డబ్బులు మొత్తం అందరూ కలిసి పంచుకుంటారు.ఈ విధముగా 2024 డిసెంబర్ నెలలో కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం కి చెందిన సత్తూరి నరేష్ కు విజయవాడ లో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడానికి, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి, వారి స్టాంపులను గుంటూరు లో తయారు చేయించి, క్లియరెన్స్ సర్టిఫికెట్ లపై వేసి, 22 లక్షల రూపాయలు తీసుకొని, హాస్పిటల్ లో ఆపరేషన్ చేసే సమయములో డాక్టర్ కు డబ్బులు ఇవ్వకుండా పారిపోయినారు.ఇప్పటి వరకు మొత్తం 10 మందికి కిడ్నీ మార్పిడి చికిత్స చట్ట విరుద్దముగా చేసినారు.ఇట్టి కేసులో బుధవారం ఉదయం 8 గంటల సమయములో ఆరుగురి నిందితులను పట్టుబడి చేయడ మైనది.ఇంకా నలుగురు పరారీలో ఉన్నారు.ఇట్టి కేసును సీసీయస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్ ఆధ్వర్యములో ఎస్ ఐ బి. సుధీర్ కుమార్ మరియు సిబ్బంది ఇట్టి కేసు లో కీలకంగా వ్యవహారించారు.వారిని కోదాడ డి ఎస్ పి యం. శ్రీధర్ రెడ్డి అభినందించడం జరిగినది.

# అక్షరాశ్యతా శాపాన్ని పెంచడమే లక్ష్యం...



పాలక వీడు జూన్ 25 నిజం చెపుతాను న్యూస్ ప్రభుత్వం అమలు చేస్తున్న న్యూ ఇండియా లెటర్ సి ప్రోగ్రాం లో భాగంగా నిరక్షరాస్యులను మరియు పాక్షిక అక్షరాలను అక్షరాసులుగా మార్చేటువంటి కార్యక్రమం లో భాగంగా పాలకవీడు మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి మరియు ఏపీవో దుర్గాప్రసాద్ వివిధ మహిళా సహాయక సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులను మరియు విద్యార్థులను వాలంటీర్లుగా నియమించుకొని న్యూ ఇండియా లెటర్స్ ప్రోగ్రాములు స్వచ్ఛందంగా అమలుపరిచి అక్షరాస్యత పెంపొందించే విధంగా కృషి చేయడానికి తగిన విధంగా సన్నద్ధంగా ఉండాలని మరియు ఆయా గ్రామాలలో సర్వేలు కచ్చితంగా నిరక్షరాస్యలను నిర్ధారించే విధంగా నిర్వహించాలని ఆ సర్వేల ఆధారంగా న్యూ ఇండియా లెటర్ సి ప్రోగ్రాం అమలుపరిచి అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు అంతే కాకుండా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మరియు ఎవరైనా సరే ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంటీరుగా పనిచేయవచ్చునని తద్వారా సమాజ సేవకు దేశంలో ఉన్న నిరక్షరాస్యతను తగ్గించడానికి అదేవిధంగా అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని పేర్కొన్నారు...

# ఆరవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**- డాక్టర్ కేతిరెడ్డి శ్రావణి దంపతుల సౌజన్యంతో .**



.నేరేడుచర్ల,జూన్25(నిజం చెపుతాం న్యూస్):పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఇప్పటివరకు నూతనంగా చేరిన 30 మంది 6 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లము చేతి వ్రాత పుస్తకములు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా. కేతిరెడ్డి శ్రావణి దంపతుల సౌజన్యంతో రూ.3000/ లు వెచ్చించి విద్యార్థులకు అందించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు దోహదపడు చేతివ్రాత పుస్తకాలను డా.శ్రావణి దంపతులు క్లబ్ ఆధ్వర్యంలో అందించడం అభినందనీయమని విద్యార్థులు తెలుగు హిందీ ఆంగ్లం మూడు భాషల్లో ధారాళంగా చదవడం, చక్కగా రాయగలిగేందుకు చేతివ్రాత పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయనీ అందుకై పాఠశాలలో చదవడం రాయడంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ విధంగా దాతల సహకారంతో విద్యార్థులకు అందిస్తున్నామని, దీనికై సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి కార్యదర్శి సైదిరెడ్డి ఉపాధ్యక్షులు సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి బొబ్బర్ల పురుషోత్తం రెడ్డి చిలక రాజు శ్రీను సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు ఎం జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహ రావు మాధవి ఎం భానుమతి ఎం నాగమణి వై జానయ్య కె వెంకటరెడ్డి బికోజి బాలు ఎన్ వెంకటేశ్వర్లు టి రామమూర్తి బికోజి ఎం బాలు ఎం యాదగిరి కే శ్రీనివాస్ రెడ్డి కే శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో ఉన్న వాటర్ ట్యాంకులలో నీటిని క్లోరిన్ టెస్ట్ చేయించిన మున్సిపల్ అధికారులు.



నేరేడుచర్ల,జూన్ 25( నిజం చెపుతాం న్యూస్ ): 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 24వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 25.06.2025 బుదవారం నాడు 05వ వార్డులో తడి చెత్త - పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం మరియు డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించటం జరిగినది. 05వ వార్డు పరిధిలో నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సంఘ బంధాల గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించటం జరిగినది. అట్టి వార్డుకు సంబందించిన వాటర్ ట్యాంకుల ద్వారా సప్లై చేయు వాటర్ ని క్లోరిన్ టెస్టులు చేయటం జరిగినది. పురపాలక సంఘం పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశీలించి రిపేర్ల గురించి తెలుసుకోవటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆర్వో జి. శ్రీనివాస రావు , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**- రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది**
**- కాంగ్రెస్ పార్టీ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు**



పాలేరు, జూన్ 25 ( నిజం చెపుతాం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ప్రభుత్వం రైతు సంక్షేమానికే పెద్ద పీట వేసిందని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. వానకాలం సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేసిందని ఆయన తెలిపారు. రైతు భరోసా పంపిణీ పై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు చేపట్టిందని ఆయన చెప్పారు. రైతులకు ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ, వరి ధాన్యం సన్నాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు భీమా వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికిదక్కిందన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని నాగరాజు అన్నారు.ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భద్రాచలం జూన్ 25 (నిజం చెపుతాం న్యూస్ )కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, 1.గొంగ జాల సత్యవతి,18,000రూ,,లు భద్రాచలం 2. కామవరపు వెంకట సుబ్రహ్మణ్యం, 26,000రూ,,లు భద్రాచలం,3. యమన. వెంకటేశ్వరరావు,60,000రూ,,లు వెంకటాపురం మండలంకు చెందిన వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోమండల నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలి..





**- షైన్ హై స్కూల్ లో,, ఎస్సై పి వెంకన్న**

బోనకల్, జూన్ 25. నిజం చెపుతా%శీ%:మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలని, ఇందులో విద్యార్థుల పాత్ర ఎంతయినా ఉందని బోనకల్ ఎస్సై పి. వెంకన్న పిలుపునిచ్చారు. అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని బోనకల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక షైన్ హై స్కూల్ లో మంగళవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తిగతం గా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం దేశం కూడా చాలా నష్టాన్ని పొందుతుందని చెప్పారు.కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ పిల్లలు అందరు నైతిక విలువలు కలిగి ఉండాలని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకూడదు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో షైన్ హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటీషన్ లో పోస్టర్లను తయారు చేసి అందరిని అశ్చర్య పరిచారు. ఈ కార్యక్రమం లో బోనకల్ పొదిలి వెంకన్న ,పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీతాల కోసం కాదు జీవితాల కోసం చేసే సమ్మె

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి....**

**- అధికారులకు సమ్మె నోటీసులు అందించిన కార్మిక సంఘాలు....**



భద్రాచలం జూన్ 25 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జులై 9 వ తారీఖున జరిగే కార్మికుల సమ్మె జీతాల కోసం కాదని కార్మికుల జీవితాల కోసం చేసే పోరాట సమ్మె అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పలువురు అధికారులకు ఆయా రంగాల సమ్మె నోటీసులను అందించారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ రమాదేవికి సమ్మె నోటీసులు అందించారు అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో డిసిహెచ్ రవీంద్ర నాయక్ ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ ముదిగొండ రామకృష్ణాలకు జులై 9 తారీకున జరిగే సమ్మె నోటీసులు అందించి కార్మిక సమ్మెకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రమక్రమంగా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో కూటమి సర్కార్ కార్మికుల పనిగట్టల సవరణ చట్టాన్ని తీసుకువచ్చి 12 గంటల పని విధానాన్ని తీసుకొస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకే చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి నిరంకుశ పాలనను మోడీ చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జూలై 9 తారీఖున భారతదేశవ్యాప్తంగా కార్మికులందరూ సమ్మెకు సిద్ధమయ్యారని కార్మికుల జీవితాల కోసం చేసే ఈ సమ్మెకు అధికారులు సహకరించాలని కోరారు. ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలలకో ఓసారి జీతాలు ఇస్తూ కార్మికుల ఆకలి బాధలతోపనిచేపిచ్చుకుంటున్నారని జీవో ప్రకారం జీతాలు కూడా చెల్లించడం లేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సైతం నెలలు తరబడి బిల్లులు రాక అప్పులు చేసి పిల్లలకు అన్నం వండి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని జూలై 9 వ తారీఖున సమ్మె తలబెట్టామని ఈ సమ్మె విజయవంతానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పారెల్లి సంతోష్ కుమార్ పిలక శివకుమారి రమ గీత మమత, వరలక్ష్మి రాజేశ్వరి, దమయంతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం మానుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్.**



భద్రాచలం జూన్ 25( నిజం చెపుతా%శీ%న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తిగా పంపిణీ చేసిన సందర్భంలో, భద్రాచలం నియోజకవర్గం రైతుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూమల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మలనాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చింతిరాల అరుణ్ రాజ్ మాట్లాడుతూ.ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు.రైతు భరోసా ద్వారా అందుతున్న నిధులను రైతులు తమ పంటల పెట్టుబడుల కోసం వినియోగించుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు.ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేస్తూనప్పటికీ, ఇవన్నీ కనిపించక, విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వ రైతు సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి, దురుద్దేశంతో చేసే విమర్శలను మానుకొని, రైతులకు మేలు చేసే ఆలోచనలతో ముందుకు రావాలని హితవు పలికారు.రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేతృత్వంలో మంత్రివర్గం సమిష్టిగా పనిచేస్తుందని తెలిపారు. రైతుల పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏ మాత్రం మారదన్నారు.గతంలో ఎప్పుడూ జరగని విధంగా, ఇచ్చిన మాట ప్రకారం కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధుల పంపిణీ పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి నేషనల్ చీఫ్ సెక్రటరీగా డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు నియామకం

**- అధికారికంగా నియమించిన జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్**




హైదరాబాద్ మే 25 బుధవారం (నిజం చెపుతాం న్యూస్ ) ఆంధ్రప్రదేశ్, అమలాపురం వాసి రాజా రామమోహన్ రావు ( రాజు )గారిని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చీఫ్ సెక్రటరీగా జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అధికారికంగా హైదరాబాద్ లోని హ్యూమన్ రైట్స్ వర్క్ షాప్ ప్రోగ్రాం లో నియమించారు. ఈ సందర్భంగా డా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజా రామమోహన్ రావు ( రాజు )గారు 1985 నుండి కొన్ని సంవత్సరాలు అమలాపురం లయన్స్ క్లబ్ సెక్రటరీ, ట్రెజరర్ గా పని చేశారన్నారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అనాధ పిల్లలకు, ఆశ్రయం లేని వారికి ఉచితంగా భోజనాలు పెట్టడం, ఉచితంగా మెడికల్ క్యాంప్ లు నిర్వహించి మందులు ఇవ్వడం, చలికాలంలో ఉచితంగా దుప్పట్లు ఇవ్వడం, రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎంతోమందిని ఆపద సమయంలో ఆదుకున్న వ్యక్తి రామ మోహన్ రావు గారు అని కొనియాడారు. 2010 లో హైదరాబాద్ కు చేరుకొని ఆంధ్రప్రదేశ్ లో లాగే తెలంగాణాలో కూడా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. అలాంటి ఎన్నో సేవా భావాలు ఉన్న మోహన్ రావు గారిని నేషనల్ చీఫ్ సెక్రటరీ గా నియమించడం జరిగిందన్నారు. నేటి నుండి సామాజిక న్యాయం కోసం, మానవ హక్కుల పరిరక్షణ కోసం, కృషి చేయాలని సూచించారు. అనంతరం మోహన్ రావు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు..

# అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించండి



భద్రాచలం జూన్ 25 (నిజం చెపుతా%శీ%న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అమెరికా అండతో పాలస్తీనా,ఇరాన్లపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాలని సిపిఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఇజ్రాయిల్ ఏకపక్షంగా పాలాస్తీనా ఇరాన్ దేశాలపై యుద్ధం చేస్తోందని ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా నిలబడడం సరైనది కాదని అన్నారు. ఇరాన్ అను పరీక్షలు నిర్వహిస్తోందని నెపంతో అమెరికా కూడా యుద్ధంలో పాల్గొనడం అత్యంత హేయమైన చర్యాఅని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి చెబుతున్న పట్టించుకోకుండా యుద్ధం కొనసాగించడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అని అన్నారు. యుద్ధం వల్ల పాలస్తీనాలో ప్రజలు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆహారం దొరకకపోవటం వల్ల ఇసుక తింటున్నామని ఓ పసిపాప సోషల్ మీడియా వేదికగా పేర్కొనడం కలచి వేస్తోందని అన్నారు.గత అనేక సంవత్సరాలుగా భారతదేశం ఇరాన్ కు అండగా ఉంటూ తన అలీనా విధానంను అమలుపరిచిందని, నేడు కేంద్రంలోని బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం సోచనీయమని అన్నారు. తక్షణమే యుద్ధం ఆపాలని చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా,పట్టణ కార్యదర్శులకు సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి, ఏ రత్నం,కుంజా శ్రీనివాస్, నాగరాజు, అజయ్ కుమార్, కనక శ్రీ, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం ఓయోలో బ్యూటీషియన్ అనుమానస్పద మృతి



శేరిలింగంపల్లి, జూన్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బ్యూటీషియన్ గా పనిచేస్తున్న అనూష (26) అనే యువతి పెళ్లి అయిన కొద్ది రోజులకే భర్తతో విడిపోయి తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈనెల 22న స్నేహితులు వద్దకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఈ క్రమంలో రాయదుర్గం పరిధి గుల్షన్ కాలనీలో ని ఓయో లాడ్జిలో ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అనూష ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయని ఆమె సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో జోరుగా సాగుతున్న ఉపాధి హామీ పనులు




శేరిలింగంపల్లి, జూన్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రం కేటాయించిన పనిదినాల్లో 70 శాతం టార్గెట్ చేరుకున్న తెలంగాణ. ఈ ఏడాది ఇప్పటివరకు 18.9 లక్షల కుటుంబాల్లోని 28.48 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించిన ప్రభుత్వం. రోజూవారీ వేతనం రూ.307 పొందేలా ప్రభుత్వం చర్యలు. పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్ని కోరతామన్న మంత్రి సీతక్క.

# విత్తన దుకాణాలపై ఎస్ఓటి పోలీసుల దాడులు



మాడ్గుల జూన్ 25 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం,శ్రీ బాలాజీ ట్రేడర్స్, మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లిలో మహేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణాలను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా ఎస్ ఓటి పోలీసుల బృందం జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు పద్మజ,మండల వ్యవసాయ అధికారి అరుణకుమారిలతో కలిసి బుధవారం దాడులు చేశారని మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి తెలిపారు.ఈ దాడులలో విత్తన దుకాణాలలోని విత్తనాలకు సంబంధించిన ఇన్వాయిస్ బిల్లుల రసీదులను,విత్తన స్టాకులను పరిశీలించి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేద్రముకు విత్తనా సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్ లేనందువలన 1,62,502/ రూపాయల విలువగల వరి విత్తనాలకు స్టాఫ్ సెల్ ఇవ్వడం జరిగిందని మండల మండల వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్ఓటి ఇన్స్పెక్టర్ ముదసిర్ అలీ, విత్తన ధ్రువీకరణ అధికారి లావణ్య,డీలర్లు జాంగిర్ మహేష్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హాఫిజ్పేటలో ఉరి వేసుకుని సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆత్మహత్య



శేరిలింగంపల్లి, జూన్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజక వర్గం ఆఫీస్ పెట్ కాలనీలో తల్లిదండ్రులతో కలిసి ఉంటున్న అనిల్ అమిత్ చౌడ్ సాఫ్ట్వేర్ ఉద్యోగి మంగళవారం రాత్రి సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల అనిల్ కు నిశ్చితార్థం జరిగింది. నవంబర్లో వివాహం నిశ్చయించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యల పై బి ఆర్ ఎస్ బడి బాట కార్యక్రమం.




శేరిలింగంపల్లి, జూన్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల పై బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్, రంగారెడ్డి జిల్లా కో బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ ఎ దుర్గా ప్రసాద్, జె కిరణ్, వై. రాజు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ వి ఇంచార్జి వై రాజు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి బి.సి సెల్ అధ్యక్షులు ముద్దంగుల మల్లేష్ ల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ను నిర్వహించారు పాఠశాల లలో ఉన్నటువంటి సమస్యలను, విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ వై. శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలోకి వరద నీరు రాకుండా ప్రధాన గేట్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హెూల్ ఏర్పాటు చేయాలని వారికి ముఖ్యంగా వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లకు తెలియజేశారు. మెయిన్ గేట్ నుండి లోపలి వరకు ఒక ర్యాంపు ను తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని వాలా హరీష్ రావు స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి ఆర్ ఎస్ వి విభాగం తో పాటు వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లు ఈ సందర్భంగా తెలిపారు.

# ఎమర్జెన్సీలో జైలుకెళ్ళిన ఉద్యమకారులకు, జర్నలిస్టులకు సన్మానం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్ నగర్ జూన్ 25( నిజం చెపుతాం)బి భారతదేశంలో 1975 ఎమర్జెన్సీ తర్వాత మరోసారి కొత్త ఎమర్జెన్సీని ప్రజలు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఏబికాంప్లెక్స్ లో జరిగిన సంవిధాన్ హత్య దివస్ అభియాన్ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీలో ఆనాడు జైలుకెళ్లిన ఉద్యమకారులను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆనాడు మీడియా గొంతు నొక్కిన ఇంద్ర గాంధీ ప్రభుత్వ నిరంకుశ ధోరణినీ గుర్తు చేస్తూ నేటి జర్నలిస్టు ప్రతినిధులకు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు రాజ్యాంగంలో ప్రధానమైన ఆరు చట్టాల కారణంగా నేడు పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడని గుర్తు చేశారు. ఆనాడు ఎమర్జెన్సీలో కోటి మందిని ఆనాటి ఇందిరా ప్రభుత్వం కుటుంబ నియంత్రణ చికిత్సలు బలవంతంగా చేసిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఆమోదం లేకుండా ప్రజల పట్ల కిరాతకంగా ఇందిరా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. 15 ఏళ్ల మైనర్ బాలుడిని కూడా ఆపరేషన్ చేశారని గుర్తు చేశారు. ఒక మురికివాడపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి వందలాది మందిని చంపితే జనతా ప్రభుత్వం వచ్చాక ఆ విషయం వెలుగు చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ నడిబొడులో ప్రజలను ఎన్కౌంటర్ చేసిన పాపం కాంగ్రెస్ ఎమర్జెన్సీ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. రాజ్యాంగం ఎంతో చక్కగా అమలు చేస్తున్న భారతదేశం నాదేశం అని ఎంతోమంది గర్వంగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఇలాంటి భారతదేశంలో రాజ్యాంగ చట్టాలను పరిరక్షించాల్సిన కొందరు పాలకులు పరిహాసం చేస్తున్నారని దానికి నిదర్శనమే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమని విమర్శించారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం అన్యాయమని అన్నారు. కొన్నేళ్ల నుంచి గత ప్రభుత్వం 50వేల మంది ఫోన్లను ట్యాపింగ్ చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏబి కాంప్లెక్స్ లో ఎమర్జెన్సీలో జైలు జీవితాన్ని అనుభవించిన స్థానికులు కందూరి కృష్ణారెడ్డి సిరసని, బాల్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వీరాంజనేయులు గౌడ్, మహమ్మద్ జామిలను ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా స్థానిక జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి బాల రాజేష్ సారాపు రమేష్ భాస్కర్ రమేష్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా అందే బాబయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ దేపల్లి అశోక్ గౌడ్ కమ్మరి భూపాల్ చారి కందూరు మనోహర్ రెడ్డి నందిగామ వెంకటేష్, ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి యువరైతు బలి



నేరడిగొండ 25,(నిజం చె చెపుతాంన్యూస్ టుడే) నేరేడుగొండ మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన యువరైతు సాబ్లే సుభాష్ %వా%% కానా సింగ్ తన చేనులో పత్తి పంటకు కలుపు తీస్తున్న సమయంలో వేలాడుతూ ఉన్న విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. గత కొన్ని నెలల నుండి విద్యుత్ తీగ వేలాడుతున్న విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా దానిని బాగు చేయాలని ఎన్నో సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం, వారి నిర్లక్ష్యానికి నేడు ఒక నిరుపేద యువ రైతు మృతి చెందాడు.

# జిల్లా స్థాయిలో రాష్ట్ర క్రీడల ఎంపిక పోటీలు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25(నిజం చెపుతాం)రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడానికి బుధవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఎంపిక పోటీలలో మొత్తం 46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 9 క్రీడా విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జూలై 1 నుండి హైదరాబాద్ హకీంపేట్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల కోసం ఎంపిక చేసినట్లు డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు శ్రీకాంత్, పెటా సెక్రటరీ భోజన్న, ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యత పెంపుకు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25 (నిజం చెప్పుతం) ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ కు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సోన్ కస్తూర్బా గాంధీ బాలికల వసతి పాఠశాల (కేజీబీవీ)ను ఆమె ఆకస్మికంగా సందర్శించారుఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు, హాజరు, తరగతిగదులు, వసతిగృహం, మరుగుదొడ్లు, భోజనశాల, స్టోర్‌రూమ్ లను కలెక్టర్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి పూట మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంతకుముందు పదవ తరగతి విద్యార్థులకు గణితం, ఇతర సబ్జెక్టులపై కలెక్టర్ భోధన చేశారు. బోర్డుపై లెక్కలు చేయించి, ప్రశ్నలు అడిగి విద్యార్థుల సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, నోటుబుకులు, యూనిఫాంలు అందాయా? అన్న విషయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలన్నారు. విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి.రామారావు, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, సలోమి, లింబాద్రి, ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లతాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన అభిమానం....

### - మండల కేంద్రం లో ఘనంగా యువ నాయకుడు అభిరామ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు
### - పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇతర నాయకులు యువత గ్రామస్తులు




తలమడుగు జూన్ 25 ( నిజం చెపుతాం న్యూస్ ): మండల కేంద్రం లో బారసా యువ నాయకుడు పిడుగు అభిరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవం గా జరిగాయి ఈ కార్యక్రమనికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు జిల్లా మండల గ్రామస్థాయి నేతలు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున వెల్లువల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తన జన్మదినం సందర్భంగా సాయి లింగిగ్రామం లో గల సాయి బాబా వృద్ధాశ్రమం లో వృద్దాలతో కలసి కేక్ కట్ చేసి వారికీ అన్నదానం నిర్వహించడం జరిగింది మండల కేంద్రం లో అభిరామ్ రెడ్డి జన్మదిన సందర్భంగా యువత పెద్ద ఎత్తున ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నేతలు అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తమ నాయకుని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడానికి రావడం తో మండల కేంద్రం మొత్తం సందడిగా మారింది వేల మంది అభిమానాన్ని సంపాదించుకొని నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని పేద బడుగు బలహీన వర్గాలకు నాయకునిగా అండగా నిలవాలని పలువురు ఆశీర్వదించారు.

# రాష్ట్రస్థాయిలో 12వ ర్యాంకు సాధించడం గర్వకారణం

### - నీలగిరి సాయి మిత్రను సన్మానించిన ఎంపీ నగేష్



తలమడుగు జూన్ 25( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల వెలువడిన ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నీలగిరి సాయి మిత్ర కు రాష్ట్రస్థాయిలో 12 ర్యాంకు రావడంతో సాయి మిత్ర ను బుధవారం ఆదిలాబాద్ ఎంపీ జి నగేష్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలన్నారు రాష్ట్రస్థాయిలో సాయి మిత్రకు 12 వ ర్యాంకు రావడం అభినందనీయం అన్నారు సాయి మిత్ర చిన్నతనం నుంచి కష్టపడి చదువుతూ క్రీడాలోనూ రాణించింది అన్నారు భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలని కోరారు అదేవిధంగా సాయి మిత్ర కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు అనంతరం సాయి మిత్రులను ఘనంగా సన్మానించారు అలాగే సాయి మిత్ర ను తలమడుగు తాహసిల్దార్ రాజమోహన్ డిప్యూటీ తాసిల్దారు ప్రభాకర్ ఝరి గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నారాయణరెడ్డి లు ఘనంగా సన్మానించారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు జిల్లా నాయకులు చంద్రకాంత్ బోడ్ల వెంకటస్వామి సుంకిడి మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్ నీలగిరి అశోక్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు రవికాంత్ యాదవ్ ఏలుగు సంజీవ్ బడగారి తిరుపతి యాదవ్ ఐండ్ల మహేందర్ ఉన్నారు

# యాదవుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ కారక్రమం



### - రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులు అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి: రాజారామ్ యాదవ్ (రాష్ట్ర అధ్యక్షులు)

సోమాజిగూడ, జూన్ 25(నిజం చెప్తాం): సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో రాజా రామ్ యాదవ్ అధ్యక్షతన యాదవుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ కారక్రమం జరిగింది. రాములు యాదవ్ మాట్లాడుతూ ఐదు ఎంఎల్ఎ టికెట్స్, ఒక ఎంపి టికెట్ ఇచ్చారు, ఇరువై నామినేటెడ్ పోస్టుల్ ఇస్తా అని ఇవ్వలేదు. మమ్మల్ని తక్కువ అంచన వేసి క్రింద స్థాయి పోస్టుల్ ఇచ్చారు. తెలంగాణ లో పదహారు శాతం జనాభా యాదవు లదే మాకు బడ్జెట్ తో కూడిన యాదవ కార్పోరేషన్ ఇస్తా అన్నారు, ఇప్పటికే కొన్ని కార్పోరేషన్లు ఏర్పాటుచేసారు కాని మాకు మాత్రం ఏమి ఇవ్వలేదు. మూడు ఎంఎల్సీ పదవులు, ఒక మంత్రి పదవి, బడ్జెట్తో కూడిన యాదవ కార్పోరేషన్ కచ్చితంగా ఇవ్వల్సిందేనని ఈ సభ ముఖంగా మేము డిమాండ్ చేస్తున్నాము. లేకుంటే ఈ నెల 30న జరిగే యాదవుల ఆత్మ గౌరవ సభలో అన్ని జిల్లాల నుండి యాదయ ప్రజలు అందరూ పాల్గోని వచ్చే స్థానిక ఎన్నికలలో మిమ్మల్ని ఓడించి మేము ఏంటో నిరుపిస్తామని తెలియజేస్తాము. రేవంత్ రెడ్డి మీ రాజకీయలకు కాంగ్రేస్ నాయకులే అసంతృప్తి చెందుతూన్నారు, ప్రజలే కాదు మూగ జీవలు కూడా నిరసన తెలిపే స్థితి వచ్చింది. ఇంతటి దారుణమైన ప్రభుత్వం ఎక్కడ లేదంటూ తెలిపారు. ఈ నెల 30 న ఇందిరా పార్క్ వద్ద జరిగే యాదవుల ఆత్మ గౌరవ సభ కు అన్ని జిల్లాలోంచి యాదవులు అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజా రామ్ యాదవ్, రాములు యాదవ్, రమేష్ యాదవ్, రాంచంద్ర యాదవ్, గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# పరిశుభ్రత పారిశుద్ధ్యంపై అలసత్వం వద్దు



తలమడుగు జున్ 25 ( నిజం చెపుతాం ప్రతినిధి ): వర్షాకాలం ను దృష్టి లో ఉంచుకొని ప్రతి గ్రామం లో పరిశుభ్రత పారిశుధ్యం ను కొనసాగించాలని ఎంపీడీఓ శేకేర్ అన్నారు బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈజియస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా ఎంపీడీఓ శేకర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు రోడ్డుపైకి రాకుండా మురుగు కాల్వల్లో మురుగు నీరు సక్రమంగా పారేలా పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చూడాలని వర్షాల తీవ్రత వల్ల ప్రజలకు అంటురోగాలు రాకుండా మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయా లన్నారు ముఖ్యం గా గ్రామాల్లో శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లోని రహదారులు వెంబడి ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు రహదారులు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు మురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పరిసరాల శుభ్రత ద్వారా ప్రజా రోగ్యం మెరుగుపడుతుందన్నారు ఈ కార్యక్రమం లో పలు గ్రామల సెక్రటరీలో ఈజియస్ అధికారులు తదితరులు పాల్గొన్నరు

# ఎమ్మార్వో ఆఫీస్ లో ఆల్ పార్టీ మీటింగ్ జరిగినాయి




హుజూర్ నగర్ జూన్ 25 నిజం చెబుతాం న్యూస్ హుజూర్నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ. హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం ఏడు మండలాలు మరియు రెండు మున్సిపాలిటీలు కలిపి గతంలో 311 బూతుల గాను ఇప్పుడు కొత్తగా 10 బూతులు పెరిగి 321 అయినాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ములకలపల్లి రాంబాబు హనీ బాయ్ మెరుగసాయి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నిర్మాణాలను వేగవంతం చేయండి



**- వంగూరు ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్**

పాలేరు, జూన్ 25 ( నిజం చెపుతాం న్యూస్) వరంగల్ జిల్లాలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలోని మాదేగపల్లెలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయాల్సిందిగా కోరుతూ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ పిలుపునివ్వడం జరిగింది. జిల్లా కేంద్రంలో నేడు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా ఎంఆర్పీఎస్ ఎమ్మెస్ పి వరంగల్ జిల్లా మండల కమిటీల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేగవంతంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన వాడవాడనా ప్రతి బస్తీలో మాదిగ దండోరా జండా దిమ్మల ను నిర్మించి దండోరా జండాలను సగర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చినారు. ఈ జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కల్లపల్లి ప్రణయ దీపు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ, మల్లన్న మాదిగ, గోలి సుధాకర్ మాదిగ, ఎమ్మెస్ షాప్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ, చిన్నపల్లి రవి మాదిగ, కల్లేపల్లి రమేష్ మాదిగ, బోయిని నారాయణ జాంబవ్, మాదాసి బాబు, గుండేటి వీరేష్ నిరంజన్, దామెర కిషోర్ మాదిగ, ఎర్ర సంతోష్ మాదిగ, బర్ల యాకయ్య మాదిగ, కోడూరి రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 25 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది చిల్కానగర్ డివిజన్లోని యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్ సిసి రోడ్ల కొరకు, సాయిరాం నగర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీ మరియు ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్ సిసి రోడ్ల కొరకు బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ ఆలయం ఎదురుగా, లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్ ల కు మరియు సిసి రోడ్లకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా విషాతాత్ ఎన్క్లేవ్ , అజ్మత్ నగర్ నుండి మల్లికార్జున నగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎమర్జెన్సీ దేశానికి చీకటి రోజు అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఇందిర గాంధీ

**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 ( నిజం చెపుతాం)యాభై ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీ కాలం దేశ ప్రజలకు చీకటి రోజు అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.బుధవారం నారాయణపేట లో బిజెపి వికారాబాద్ జిల్లా ఇంఛార్జి పగుడాకుల శ్రీనివాసులు,నారాయణపేట బిజేపీ జిల్లా అధ్యక్షుడు కె.సత్య యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు నాటి ప్రధాని ఇందిరగాంధీ అధికార దాహంతో కోర్టు తీర్పును అపహస్యం చేస్తూ ఒక్క కాలం పోటుతో దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించి అరాచకాలకు పాల్పడ్డారని అన్నారు.ఎందరో నాయకులు ప్రముఖులను అరెస్ట్ చేయించి ఇబ్బందులు కల్పించారని అన్నారు. అధికారాన్ని కాపాడుకోవడం కోసం రాజ్యాంగాన్ని సవరించి తూట్లు పొడిచారని అన్నా రు.చివరకు పత్రిక స్వేచ్ఛను కాలరాసిందని విమర్శిం చారు.కానీ తరువాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా గల్లంతు అయి ఇందిరాగాంధీ కనీసం డిపాజిట్ దక్కించు కాలేక పోయిందని అన్నారు. ఎమర్జెన్సీ తో ఇబ్బందులు పడ్డ ప్రజలు కాంగ్రెస్ కు గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. నేడు కూడా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ అంటూ రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పుస్తకం పట్టుకుని ప్రజలను మోసం చేస్తున్నా రనీ విమర్శించారు.కానీ ప్రజలు గుర్తించి కాంగ్రెస్ కు ప్రతి ఎన్నికల్లో బుద్ధి చెప్పార ని అన్నారు.

# రేషన్ కార్డుదారులు మూడు నెలల రేషన్ ను.. సద్వినియోగం చేసుకోండి

**- సివిల్ సప్లై డిటి.. రాజు**



చర్ల జూన్ 24( నిజం చెపుతాం ) మండలంలోని రేషన్ కార్డుదారులు జూన్, జూలై ,ఆగస్ట్ నెలలకు సంబంధించి మూడు నెలల కు సంబంధించిన కోట పంపిణీ ఈనెల 30 తేదీ లోపు కార్డ్ దారులు రేషన్ సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం పౌరసరఫరాల డి.టి ఈ రాజు సందర్భంగా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 23 రేషన్ షాపులు దుకాణాల ఉన్నాయన్నారు .మొత్తం రేషన్ కార్డులు12931 అని అన్నారు .రేషన్ అలాట్మెంట్ 74 83 55 కేజీలు( 74 83.55 క్వింటాలు ) కేటాయించటం జరిగిందన్నారు ఇప్పటివరకు 80.31% శాతంసన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు మండలంలోని ఎఫ్ పి హషాపుల డీలర్లు డి .ఆర్ డిపోలకు సంబంధించిన సేల్స్ మేన్లు ఉదయం సాయంత్రం రెండు పూటలు దుకాణాలను తెరిచి ఉంటారని అన్నారు ఏ రేషన్ షాప్ దుకాణం అయిన సమయపాలన పాటించకపోతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులకు ఘన సన్మానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 ( నిజం చెపుతాం) నాటి ప్రధాని ఇందిర్గాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు జీవితం గడిపిన పోరాట యోధులకు బుధవారం నారాయణపేట లో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులు జి.కుర్మన్న, కుంటి ఎల్లప్ప, జి.నింగిరెడ్డి,నాగురావు నామాజీ, రమేష్, సంఘం నాథ్, నర్సింహులు పాల్గొన్నారు. వీరిని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కే. రతంగ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,మాజీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,నాయకులు ఆశప్పా,ఈ.వెంకట్ రాములు, సాయిబన్న,గణప శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమర్జెన్సీ నాటి జైలు అనుభవాలను వారు గుర్తు చేస్తూ కార్యకర్తలకు వివరించారు.స్వార్థం కోసమే కాంగ్రెస్ పని చేస్తున్నదని వారు విమర్శించారు.కానీ ఏ స్వార్థం లేకుండా దేశ హితం కోసం సర్వం త్యజించి ప్రధాని నరేంద్రమోడీ పనిచేస్తున్నారని అన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,ప్రధాన కార్యదర్శి వడ్డే దత్తు,నాయకులు వై.నారాయణరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చిన్న రఘు,నక్క సత్యనారాయణ ఉమా కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఇసుక మాఫియా పై ఉక్కు పాదం

**- ఏలు వారి గూడెంలో ఇసుక కోసం తిప్పలు**
**- ఇందిరమ్మ ఇల్లులకు ఇసుక కరువాయే,**
**- వర్షానికి పునాది గుంటలో నీళ్లు నిండే మీరు పర్మిషన్లు ఇయ్యకపాయె**

తిరుమలా య పాలెం జూన్ 25 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలా య పాలెం మండలం ఇందిరమ్మ ఇల్లులకు, ఇసుక కరువాయే, వస్తున్నారు పట్టుకుంటున్నారు, పర్మిషన్ ఇయ్యండి, మొరం ఫెట్టుకుంటున్న గ్రామస్తులు అక్కడక్కడ గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఇసుక ఇబ్బంది అవుతుంది, వర్షాలు వస్తున్నాయి, పునాదులకు నీళ్లు నిండుతుంది, మాకు ఇసుకనే రప్పించండి బాబు, మొర మొత్తుకుంటున్న గ్రామస్తులు, ముఖ్యంగా ఏలువారిగూడెంలో ఇసుక కోసం తిప్పల పడుతున్న గ్రామస్తులు, ఏ ప్రభుత్వం మారిన ఏలు వారి గూడెం అభివృద్ధిలో ఉంటుంది, కానీ అలాంటి గ్రామానికి ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లులకు ఇసుక కన్వయితుంది, తహసిల్దార్ ఆఫీసుకు తిరుగుతున్న గ్రామస్తులు, మీరు టోకెన్ ఇస్తేనే, మాకు అక్కడ పని, ఓ పక్క ఉరుము మెరుపులతో వర్షం, మరో పక్క 42 రోజులలోపు, బేస్మెంట్ లేకపోతే బిల్లు రాదు అంటున్న గ్రామంలో కబుర్లు మీరే అర్థం చేసుకొని, మాకు ఇసుక వచ్చే మార్గం చేయండి, ఉన్న ఇల్లు పోయింది, కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి ఇసుక రావట్లేదు, మమ్ముల ఏం చేయమంటారు, ముసలమ్మ మాటల్లాగా, చెప్పుకుంటూ పోతే, పని జరిగేటట్టు లేదు, ఒక్కసారి మాపై దయ చూపియండి అంటున్న, వీరస్వామి కృష్ణ వెంకటేశ్వర్లు, ఇంకా చెప్పుకుంటూ పోతే చాలామంది ఉన్నారు, ఏలువారిగూడెం ప్రజలు


# ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులకు ఘన సన్మానం





నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 ( నిజం చెపుతాం) నాటి ప్రధాని ఇందిర్గాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు జీవితం గడిపిన పోరాట యోధులకు బుధవారం నారాయణపేట లో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులు జి.కుర్మన్న, కుంటి ఎల్లప్ప, జి.నింగిరెడ్డి,నాగురావు నామాజీ, రమేష్, సంఘం నాథ్, నర్సింహులు పాల్గొన్నారు. వీరిని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కే. రతంగ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,మాజీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,నాయకులు ఆశప్పా,ఈ.వెంకట్ రాములు, సాయిబన్న,గణప శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమర్జెన్సీ నాటి జైలు అనుభవాలను వారు గుర్తు చేస్తూ కార్యకర్తలకు వివరించారు.స్వార్థం కోసమే కాంగ్రెస్ పని చేస్తున్నదని వారు విమర్శించారు.కానీ ఏ స్వార్థం లేకుండా దేశ హితం కోసం సర్వం త్యజించి ప్రధాని నరేంద్రమోడీ పనిచేస్తున్నారని అన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,ప్రధాన కార్యదర్శి వడ్డే దత్తు,నాయకులు వై.నారాయణరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చిన్న రఘు,నక్క సత్యనారాయణ ఉమా కాంత్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జూన్ 25 (నిజం చెపుతాం)మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరైనారు. రామంతపూర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %ఁ% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు ప్లేట్లను తమ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి , బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గంధం నాగేశ్వరరావు, జహంగీర్, బోసాని పవన్, వంజరి సంతోష్, కిట్టు, ఆనంద్ యాదవ్, రాజు, వంశీ, ఉద్యమకారులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన మున్సిపల్ యూనియన్ నాయకులు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 ( నిజం చెపుతాం) దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నారాయణపేట మున్సిపల్ ఉద్యోగ కార్మికులు పాల్గొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ కు మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) అధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతు జూలై 9 నజరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొంటున్నట్లు తెలిపారు.పెరుగుతున్న ధరల కనుగుణంగా ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం పెంచాలని కోరారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం అభద్రత బావనలో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారుఈ సమ్మె నోటీసు అందజేసిన వారిలో మున్సిపల్ యూనియన్ నాయకులు గణేష్,ఆశప్పు, నరసింహ తదితరులుఉన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్లను ఆవిష్కరించిన చైర్మన్

జడ్చర్ల మే 25, (నిజం చెపుతాం)కళాకారుడు,గాయకుడు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ కీ.శే. స్వర్గీయ వేద సాయి చందు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆయన స్వంత గ్రామం వనపర్తి జిల్లా అమరచింతలో ఈనెల 29వ తేదీన నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఈరోజు జడ్చర్లలో బిఆర్ఎస్ పార్టీ మండల,పట్టణ నాయకులు ఆవిష్కరించడం జరిగినదిలి... పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పిట్టల మురళి,శ్రీశైలం యాదవ్, ప్రనిల్ చందర్, కోనేటి నరసింహులు,యూత్ వింగ్ నాయకులు వీరేష్,సుప్ప ప్రకాష్,



బంగారి వెంకటేష్, స్థానిక కౌన్సిలర్లు, ప్రశాంత్ రెడ్డి సతీష్ కరాటే శ్రీను కార్యదర్శి నాయకులు అభిమానులు పాల్గొన్నారులి

# సింగరేణి కంపెనీకి వచ్చిన లాభాలలో 40 శాతం వాటా కార్మికులకివ్వాలి

**- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 25: భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ 2024 2025 ఆర్థిక సంవత్సరం పూర్తయిన యాజమాన్యం కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించకపోవడంలో అంతరాయం ఏమిటి, వెంటనే పూర్తిస్థాయిలో లాభాలు ప్రకటించి ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న కార్మికులకు లాభాల నుండి 40 శాతం వాటాను కార్మికులకు పంచాలని, కార్మికుల పిల్లలకు విద్య కోసం ఉపయోగపడతాయని ఇప్పటికే స్కూలు కాలేజీలు స్టార్ట్ అయినాయని 2024 2025 సంవత్సరం యాజమాన్యం కార్మికుల పైన పెట్టిన ఉత్పత్తి లక్ష్యాన్ని పూర్తి చేసి మూడు నెలలు అవుతున్న సింగరేణి యాజమాన్యం ఇంకా లాభాలను ప్రకటించలేదు, లాభాలను ఇంకా ఎప్పుడు వెల్లడిస్తారు కార్మికులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మార్చి వరకు సింగరేణి ఉత్పత్తి ఏడాదిగా పరిగణిస్తారు లాభాల టర్నవర్ను ఏప్రిల్ నుండి మార్చ్




వరకు లెక్కించి అందులో కొంత శాతాన్ని కార్మికుల ప్రకటిస్తోంది ఈసారైనా తమకు రావలసిన వాటాను త్వరగా చెల్లించాలని ఇట్టి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియలో నిర్ణయం తీసుకొని వెంటనే యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని, ఇట్టి విషయంలో గుర్తింపు ప్రాతినిత్య కార్మిక సంఘాలు కార్మికుల పక్షాన చొరవ తీసుకొని లాభాల వాటను ప్రకటింపచేసి కార్మికుల పక్షాన నిలబడాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుఎస్ కార్మిక సంఘం నాయకులుదాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, జయశంకర్, ఎండి సాజిత్,తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో నిరంతర కృషి చేయాలి...





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలన, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమా లపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని, జిల్లాలో ప్రతి గ్రామంలో వనరబుల్ గ్రూప్స్ వ్యక్తులను గుర్తించి, వారంలో రెండు రోజులు క్యాంపు మోడ్ మొబిలైజేషన్ ద్వారా ఆర్బీఎస్కే వాహనాలు, 108 వాహనాలలో తీసుకువచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూరు నాగారంలో, జిల్లా లోని ప్రధాన ఆసుపత్రులలో వారికి ఎక్స్రే రే తో పాటు సిబినాట్ పరీక్షలను చేయించాలని, అప్పుడే ఎక్కువ మందికి టీబీ వ్యాధిని గుర్తించవచ్చునని తెలిపారు. క్షయ వ్యాధి వ్యాప్తి నిరోధించడం పట్ల అవగాహన కల్పించడంతోపాటు మంచి పోషకాహారాన్ని అందించాలని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల పరిధిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ రాజ్ సిబ్బందితో సమన్వయ పర్చుకోవాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల కుఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ పాకెట్లను నిల్వ ఉంచుకోవాలని వైద్యాధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్, జిల్లా ఉపవైద్యా ఆరోగ్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ క్రాంతికుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్ , డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఏ యం ఓ దుర్గారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బీఎస్కే ఎం సి హెచ్ ప్రోగ్రాం వైద్యులు మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు ల్యాబ్ టెక్నీషియన్స్ ఆరోగ్య కార్యకర్తలు టీబి ప్రోగ్రాం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మండలంలోని,పలు ప్రవేట్ పాఠశాలను సందర్శించిన,జాతీయ మానవ హక్కుల కమిటీ

రామగుండం జూన్ 25, (నిజం న్యూస్) జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్ది బడిగ శ్రీనివాస్ రెడ్డి,ఆదేశాలను బుధవారం రోజున,రామగుండం మండలంలోని,పలు ప్రైవేట్ విద్యాసంస్థలను సందర్శించడం జరిగినది.వాటిని ఉద్దేశిస్తూ..అధిక ఫీజులు వసూలు చేస్తూ,విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని,విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ..మరియు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు విద్యాసంస్థల్లోనే విక్రయిస్తున్నారని,స్పెషల్ ఫీజులను కూడా అధికంగా తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారు.కావున వాటిని ఉద్దేశిస్తూ.. బుధవారం రోజున, జాతీయ మానవ హక్కుల కమిటీ పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని,నారాయణ స్కూల్,కృష్ణవేణి టాలెంట్ స్కూల్,గుడ్ మార్నింగ్ స్కూల్,సందర్శించడం జరిగినది.పెద్దపెల్లి జిల్లా ఉమెన్ కన్వీనర్




సత్యవతి రామగుండం మండల చైర్మన్ బండారి రమేష్, జనరల్ సెక్రెటరీ అడప రాజు,గోదావరిఖని పట్టణ అధ్యక్షులు చిన్నోజు సందీప్,గోదావరిఖని పట్టణ జనరల్ సెక్రెటరీ సంతోష్,వెళ్లడం జరిగినది.

# సింగరేణిలో..జూలై 9 న,దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

రామగుండం జూన్ 25, (నిజం న్యూస్) జేఏసీ సంఘాల నాయకుల పిలుపు కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. మరియు సింగరేణి లో కొత్త గనులు కెటాయించాలని డిమాండ్ చేస్తూ, బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో.. సింగరేణి జేఏసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న, సింగరేణిలో..దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికేఎస్ మరియు ఐఎఫ్టీయు సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ధర్మపురి,తుమ్మల



రాజారెడ్డి,మిర్యాల రాజిరెడ్డి,కే.విశ్వనాథ్ తో పాటు,జేఏసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారి అవినీతిపై తెలంగాణ టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు ఫిర్యాదు

రామగుండం జూన్ 25, (నిజం న్యూస్)రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారి (డిపిఓ) నవీన్ తీవ్ర అవినీతి,అధికార దుర్వినియోగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై రామగుండానికి చెందిన న్యాయవాది సింగం జనార్ధన్ తెలంగాణ రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, ఎన్‌టీపీసీ పరిధిలో ఉన్న, లక్ష్మీ నరసింహ గార్డెన్స్ ఏ/సి ఫంక్షన్ హాల్ యజమాని చింతలపల్లి కిషన్ రావు,మున్సిపల్ అనుమతులు లేకుండానే పార్కింగ్ స్థలంపై అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మించారని పేర్కొన్నారు. సంబంధిత ఫంక్షన్ హాల్ పై కూడా అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ,అధికారుల నుండి ఎలాంటి చర్యలు తీసుకోబడలేదని వాపోయారు.టీపీఓ నవీన్ గత కొంతకాలంగా కార్యాలయంలో లభ్యం కాకపోవడమే కాకుండా,ఫోన్‌కాల్స్‌కు కూడా స్పందించడం లేదని,బాధితులతో కాకుండా ఫంక్షన్ హాల్ యజమానితో కుమ్మక్కై, ఫిర్యాదులను ఎలాంటి పరిశీలన లేకుండా కాలయాపన చేస్తున్నాడని ఫిర్యాదుదారు ఆరోపించారు.ఈ క్రమంలో..టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అలాగే అనుమతులు లేకుండా నిర్మించిన కాంపౌండ్ వాల్ మరియు గదులను తొలగించాలని డైరెక్టర్ టౌన్ ప్లానింగ్‌కి విజ్ఞప్తి చేశారు.ఇకపోతే ఈ వ్యవహారంపై పెద్దపెల్లి జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు లేఖను జతపరిచినట్లు ఆయన తెలిపారుఈ ఫిర్యాదుకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ మంత్రికి, మరియు ముఖ్యమంత్రి కార్యాలయానికి ప్రతులు పంపినట్లు వెల్లడించారు.

# స్కావెంజర్లకు వేతనాలు చెల్లించాలి

ఏటూరునాగారం జూన్ 25,(నిజం చెపుతాం) ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లుగా పనిచేస్తున్న కార్మికులకు గత ఏడాది నుంచి వేతనాలు రావడం లేదు వారికి చెల్లించాలని జిల్లా పరిషత్ పాఠశాలల స్కావెంజర్స్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారుమండల కేంద్రంలోని ఎంఈఓ మల్లయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెట్లకు నీళ్లు పోయడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడం, పరిసరాలను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. అక్టో బర్ నుంచి ఇప్పటి వరకు పనిచేయగా ఒక అక్టోబర్నెల వేతనం మాత్రమే ఇచ్చారని, మిగతావి ఇవ్వద న్నారు. వేతనాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ధనలక్ష్మీ, దుర్గ, నాగలక్ష్మీ, భాగ్య, కమ లమ్మ , సునీత పాల్గొన్నారు.స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలివెంకటాపురం మండలం స్కావెంజర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ



మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణకు స్కావెంజర్ల అసోసియే షన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ వేతనాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, వెంకటేశ్వర్లు, పోశమ్మ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్

గూడూరు ప్రతినిధి జూన్ 25 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో కొమ్ముల వెంకన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి అరకింట బియ్యం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన




కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల విష్ణు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ వాంకుడోత్ చందు గుగులోతు జవహర్ నామిల్లి రమేష్ అయోధ్య తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పై దాడులను ఖండించాలి






**- ఏటూరునాగారం ప్రెస్ క్లబ్**

ఏటూరునాగారం జూన్ 25,(నిజం చెపుతాం): ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి పాల్పడగా వారిని కఠినంగా శిక్షించాలని ,విలేకరులపై దాడులను ఆపాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు నల్ల బ్యాడ్జిలు ధరించి ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అబ్జల్ పాషా, ఉపాధ్యక్షులు కుదురుపాక రాజేశ్,ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్,విలేకరులు నూక ప్రభాకర్,వసంత రమేష్,లకుమయ్య,చింతపల్లి వెంకటేశ్వర్లు,గంపల శివ,వసంత రమేష్ ,బోడ సత్యం,జూపాక కృష్ణ,లాలయ్య,యగ్గడి వెంకటేశ్వర్లు,కుదురుపాక ప్రవీణ్,గౌరీశంకర్,గణపనేని రవి ,ప్రతాప్, ప్రణయ్ , తిరుమల్,దామోదర్,పిట్టల శివ, చిటమటా

# గీత దాటితే ఫైన్ విధిస్తాం సీఐ మహేందర్ రెడ్డి

మహబూబాబాద్,జూన్, 25,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) మహబూబాబాద్ పట్టణ ప్రజలకు టౌన్ పోలీసులు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముత్యాలమ్మ సెంటర్, నెహ్రూ సెంటర్, శ్రీనివాస సెంటర్లలో వ్యాపార




సముదాయాల ముందు నో పార్కింగ్ లైన్ పెయింటింగ్ను వేయించినట్లు టౌన్ సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. వాహనదారులు లైన్ లోపల మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలని, ఒకవేళ నియమాలు పాటించకపోతే వాహన యజమానులకు ఫైన్ విధిస్తామని హెచ్చరించారు.

# ఆంధ్రజ్యోతి విలేఖరిపై దాడి దుర్మార్గం

### - బి ఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న



ఏటూరునాగారం(ములుగు) జూన్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తాడ్వాయి మండలంలోని ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీకాంత్ రెడ్డి జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. స్వేచ్ఛాయుతంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఖరిని వెలుగులోకి తెచ్చే పాత్రికేయులపై దౌర్జన్యం కొనసాగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగాపేర్కొన్నారు.జర్నలిస్టులు భద్రతతో తమ పనులు కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, దాడిలో పాల్గొన్నవారిపై కఠిన చర్యలు అవసరమన్నారు. మీడియా స్వేచ్ఛకు ఇది ఒక సవాలుగా మారితే ఊరుకోబోమన్నారు. పత్రికా స్వేచ్ఛకు పెను ప్రమాదంజనాల సమస్యలు, ప్రభుత్వ నిర్లక్ష్యాలను వెలుగులోకి తెచ్చే విలేఖరులను అణచివేయాలనే దురాలోచనలే ఇటువంటి దాడుల రూపంలో వెలిసే ప్రమాదాన్ని సూచిస్తున్నాయని జంపన్న హెచ్చరించారు. బాధిత విలేఖరికి న్యాయం జరగాలనీ, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జంపన్న డిమాండ్ చేశారు.బి

# రైతులకు ఆయిల్ పామ్ సాగు,లాభాలపై అవగాహన కల్పించాలి





మహబూబాబాద్,జూన్, 25, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలి జిల్లాలోఎరువులు,సీడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలి, పర్టిలైజర్ షాప్ల తనిఖీ నిర్వహించాలి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగబుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి వ్యవసాయ, హార్టికల్చర్, సహకార శాఖ, ఫర్టిలైజర్స్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార, సంఘా ల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు, పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు,జిల్లాలో 4500 ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 542 ఎకరాల లక్ష్యం పూర్తి చేసామని మిగిలిన లక్ష్యాలను ఆగస్టు మాసంలోపు నెలవారీగా ప్రత్యేక కార్యచరణ చేపట్టి లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు ఇప్పటికే క్షేత్రస్థాయిలో తనకి పూర్తయిన 2723 ఎకరాల విస్తీర్ణనాకి ప్రభుత్వం సూచించిన ప్రకారం రాయితీ మినహా సొమ్మును రైతుల నుండి డిడి రూపం సేకరించాలన్నారు ప్రస్తుత పంటల విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా 9419.894, డీఏపీ 1299.2, ఏంఓపి 387.66, ఎస్ఎస్పి 830.2, కాంప్లెక్స్ 728264, మెట్రిక్ టన్నులు, నిలువలు సిద్ధంగా ఉన్నాయని రైతులు ఏలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు ప్రతి వారం రోజులకు ఒకసారి ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించి స్టాకు రిజిస్టర్లను , ఈ పాస్ మిషన్లు సరిచూసుకోవాలన్నారు ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని చూసుకోవాలన్నారు ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల ఆధార్ ఈకేవైసి, అనుసంధానంతో ఫార్మర్ రిజిస్ట్రి పూర్తి చేయాలన్నారు,రైతుల సౌకర్యార్థం జిల్లాలో సహకార శాఖ ద్వారా (35) ఎరువుల దుకాణాల పాయింట్లు ప్రారంభించి సిద్ధంగా ఉంచామని, రైతుల అవసరాల కు అనుగుణంగా సరిపడా ఎరువులు నిలువలు గోడౌన్సులలో సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు,నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు, (రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు) అనే కార్యక్రమం ద్వారా ప్రతి అంశంలో వారికి అవగాహన కల్పించి ప్రచారం చేయాలన్నారు ఆయిల్ పామ్ విస్తరణకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆయిల్ ఫెడ్ సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు అందరూ పరస్పర సహకారంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు అంతరం ఉద్యాన దర్శని అనే బుక్కులు ఆవిష్కరించారు,లిఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియన్న, ఎడిఎలు శ్రీనివాస్ రావు, మురళీ, విజయ్ చంద్ర, అన్ని మండలాల ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మండల మహాసభలకు పది వేల రూపాయల విరాళం



### - గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి శివరాత్రి కవిత విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం,జూన్25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈనెల 27న నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ,15 మండల సభకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ 10,000 పది వేల రూపాయల విరాళాన్ని సిపిఐ పార్టీ నాయకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం,నాయకులు కురుమిద్దె శ్రీనివాస్,పల్లె మల్లారెడ్డి,రాసాల వెంకటేష్,బొడ్డుపల్లి గాలయ్య, జక్కిడి యాది రెడ్డి,శ్రీరామ్,వీరమల్ల యాదయ్య,మన్నే శంకర్ రెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం

టూరు నాగారం జూన్ 25,(నిజం చెపుతాం): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల మేరకు కళాశాల %చీూూ% యూనిట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము ఏటూర్ నాగారం పోలీస్ డిపార్ట్మెంట్ మరియు %×జూూ% ( వాత్సల్య ) వారి సహకారంతో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షతన ప్రారంభం కావడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎటూర్ నాగారం సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు పేర్కొన్నారు. అనంతరం సిపిడిఓ ప్రేమలత గారు మాట్లాడుతూ డ్రగ్స్ పై యువతకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అవేర్నెస్ పై యాంటీ డ్రగ్సెల్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారు అందించిన బంగారు, వెండి, బ్రాంజ్ మెడల్స్ ను మరియు ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. మెడల్స్ సాధించిన విద్యార్థులను అతిథులు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాజ్ కుమార్, హరి, ఎన్ఎస్ఎస్ %ు% ఏ డి సి కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, కోఆర్డినేటర్ జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భావన, భాస్కర్, జీవ వేణి, అభిలాష్, మున్ని తదితర అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది మరియు ఐసిపిఎస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ భూపాలపల్లి జర్నలిస్టుల నిరసన

### - నిరంతరం పనిచేసే జర్నలిస్టులపై దాడి చేయడం హేమమైన చర్య - ఐ జే యూ అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 25: స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కోసం నిస్వార్థంగా నిరంతరం పనిచేసే జర్నలిస్టులపై దాడి చేయడం హేమమైన చర్యని జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవకల్ని వెలికితీస్తూ వార్త కథనం రాయడం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని,నిన్న సాయంత్రం కొంతమంది దుండగలు అతను ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆపి అతనిపై దాడి చేసి అత్యాయత్నం చేసే ప్రయత్నం చేశారు. ఇది కేవలం శ్రీకాంత్ రెడ్డి పైన జరిగిన దాడి కాదని ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం కోసం ప్రజల స్వేచ్ఛను హరిస్తూ దొరల పాలన తీసుకురావడం కోసం కొంతమంది దుండగులు చేసిన ప్రజాస్వామ్య కూని చేసిన ప్రయత్నమన్నారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి కి మద్దతుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలియజేస్తూ అతనిపై దాడి చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకురావాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామల శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, రవి భాస్కర్, ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ సమ్మయ్య, శీను, రాంబాబు, జెల్డి రమేష్, సర్వేశ్వరరావు, రవి, బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన: సబ్బురి శ్రీనివాస్



యాదగిరిగుట్ట,జూన్25(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి విచ్చేసిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ కి కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్ ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, పిట్టల బాలరాజు, డోకూరి ప్రకాష్, ఉ ప్పునూతల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



వలిగొండ జూన్ 25 (నిజం చెవుతాం)భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మకు 24,000, గోపరాజుపల్లి గ్రామానికి చెందిన పి. పుష్పమ్మకు 19,000, అరూర్ గ్రామానికి చెందిన బి. శ్రీశైలంకు 60,000 రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య గౌడ్, బత్తిని సహదేవ్ గౌడ్, పులిపలుపుల రాములు, చిలుగూరి సత్తిరెడ్డి, సలిగంజి బిక్షపతి, గుర్నాథ్ పల్లి భాస్కర్, బంధారపు నరసింహ, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు అందించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



మునుగోడు జూన్ 25 (నిజం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను రాజకీయ జోక్యం లేకుండా , అర్హులైన లబ్ధిదారులకే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు . బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకుల జోక్యంతో అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందన ద్రాక్షల మరవని ఆరోపించారు . అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా అధికారుల పర్యవేక్షణలో సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు . రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులన మంజూరు చేయాలని కోరారు. నిరుద్యోగుల కు స్వయం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లో అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా ఉన్న వారికి అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అధికారులు తీపి కొట్టి , స్వసక్తిగా ఎదిగేందుకు ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేయకుండా కాలయాపన చేయడం దారుణమని మండిపడ్డారు . 2 లక్షల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న గ్రామాలలో ప్రజలకు అవసరమైన వసతులు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు . స్పెషల్ అధికారుల పాలనలో ప్రజా సమస్యలు గ్రామాలలో తీవ్రంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , శివర్ల వీరమల్లు , యాట యాదయ్య, పగడాల కాంతయ్య , కొంక రాజయ్య, దొండ వెంకన్న , తదితరులున్నారు...

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**- మేకల శేఖర్ ముదిరాజ్ మాజీ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు**



సంస్థాన్ నారాయణపురం,జూన్25,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ పటిష్ఠం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో జెడ్పి చైర్మన్లు,జడ్పీటీసీలు,మున్సిపల్ ఛైర్మెన్లు,కౌన్సిలర్లు,ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచలు,వార్డ్ సభ్యుల ను అత్యధికంగా గెలుపుంచుకునేనందుకు ప్రతి కార్యకర్త, నాయకులు,సమన్వయంతో పనిచేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి - సిఐటియు



వలిగొండ జూన్ 25 (నిజం చెపుతాం) భవనిర్మాణ కార్మిక సంఘం వెల్వర్తి గ్రామశాఖ అధ్యక్షులు కల్హూరి అంజయ్య అనారోగ్యంతో బుధవారం మరణించడం జరిగింది. భవనిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాపం తెలియజేస్తూ పుష్పగుచ్ఛాల నుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు తుర్కపల్లి సురేందర్ మరియు భవనిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాధారపు మల్లేశంలు మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికులు కల్హూరి అంజయ్య గత 35 సంవత్సరాల నుండి భవ నిర్మాణ కార్మికుడిగా పని చేసుకుంటూ అనేక ప్రమాదాలకు గురి కావడం జరిగిందని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం బాధాకరమని అన్నారు. అంజయ్య భవనిర్మాణ కార్మిక సంఘం గ్రామశాఖ అధ్యక్షులుగా గత కొంతకాలంగా పనిచేస్తూ కార్మికులకు అనేక సేవలు అందించారని ఆయన లేకపోవడం కార్మికులకు నష్టం జరిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంజయ్య కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సింగారం వెంకటేశం మండల నాయకులు ఉక్కుర్తి స్వామి, మొగిలిపాక ఎల్ల స్వామి, చేగురి నగేష్, కలిమిరా సుదర్శన్, ఉకుర్తి నాగయ్య, కల్హూరి బాలరాజు, పోలెపాక శంకర్, కలుకూరి శంకరయ్య, బొజ్జ కిష్టయ్య, చెమడాల నర్సింగ్, ఉక్కుర్తి శీను, గుర్రాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల దాణ కోసం పచ్చిగడ్డి సాగు చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- మూడు గ్రామాల్లోని 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పెంచాలని ఆదేశం**
**- గోశాలలో నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి**
**- తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ**



వేములవాడ,జూన్ 25,(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల దాణ కోసం పచ్చి గడ్డిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణ, కోడెలు, గడ్డిని పరిశీలించారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు.గోశాల ఆవరణలో మట్టిని చదును చేయించాలని, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కోడలకు నిత్యం పచ్చిగడ్డి అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేములవాడ పరిధిలోనిహొ హనుమక్కపల్లిలో 22 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు, మూఢపల్లిలోనిహొ20 ఎకరాలు మొత్తం 82 ఎకరాల ప్రభుత్వ భూముల్లో పచ్చి గడ్డి పెంపకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డిని ఆదేశించారు. అలాగే గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నియమించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి డ్రెస్ కోడ్ ,ఐడి కార్డ్ అందించాలని సూచించారు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై శిక్షణ అందజేయాలని, అలాగే సైలేజ్ బేరింగ్ మిషన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న ఆలయ ఇన్చార్జి ఈవో రాధాభాయ్, పశుసంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30 లోపున స్థానిక ఎన్నికల హైకోర్టు కీలక తీర్పు పట్ల హర్షం

**- పొలాస నరేందర్ అధ్యక్షులు,బీసీ సాధికారిత సంఘం ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా**



వేములవాడ,జూన్ 25,(నిజం చెపుతాం)స్థానిక సంస్థలకు ఎన్నికలను సెప్టెంబర్ 30 వ తేదీ లోపున ఎన్నికలను నిర్వహించాలని , రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ నేడు హైకోర్టు కీలక తీర్పును ఇవ్వడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం ప్రకటించారు.సుమారు 18 మాసాలనుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఇటు కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా రాక,రాష్ట్ర ప్రభుత్వ నిధులు సరిపోక,పాలక వర్గాలు లేక కుర్చీలు కాలీ ఉ ఒడడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కరువై,గ్రామాలు కుంటుపడి అందాకారంగా తయారయ్యేనని,స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలను నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని,కేంద్రం రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం తెలుపక పోవడంతో ఎన్నికల్లో తీవ్ర జాప్యం జరుగుతుండడం చాల బాధాకరమని పొలాస నరేందర్ అన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి,సీనియర్ న్యాయమూర్తి వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 25 (నిజం చెపుతాం)మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు బుధవారం వనపర్తి పట్టణంలోని 600 మంది విద్యార్థులతో సి.వి రామన్ జూనియర్ కళాశాలలో 26.06.2025 రోజు మాదకద్రవ్యాల దుర్వినియోగం %c% అక్రమ రవాణాకు వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. విద్యార్థులు అన్ని రూపాలలో లభించే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు మరియు మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన కలిగే దుష్ఫలితాల గురించి వివరించడంతోపాటు ప్రభుత్వం ఆంక్షలు విధించిన మాదకద్రవ్యాలను విక్రయిస్తూ లేదా స్వీకరిస్తూ పట్టుబడితే కఠినమైన శిక్షలు అమలు అవుతాయని సూచించారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్స్ ఉత్తరయ్య, కృష్ణయ్య, కళాశాల కరస్పాండెంట్ వీరయ్య, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు జి ఎస్ ఎస్ ప్రకాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మించుకోవాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 25 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్దిదారులు తమ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బుధవారం పాన్గల్ మండలంలోని మాధవరావు పల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.గ్రామానికి 57 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 36 ఇళ్లకు ముగ్గులు పోసి 17 ఇళ్లు స్లాబ్ వరకు పూర్తి అయ్యాయి.ఇళ్లను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. మిగిలిన వాళ్ళు నిర్మాణం ప్రారంభించలేదు కాబట్టి వారికి రద్దు చేసి అర్హత ఉన్న ఇతరులకు సిఫారసు చేయాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 25 (నిజం చెపుతాం) మాధవరావు పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నప్పటికినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబుద్ధులు నేర్పిస్తూ ప్రతి సంవత్సరం 5వ తరగతిలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందేవిధంగా చూడటం పై ఉపాధ్యాయుడు వీరస్వామి నీ కలెక్టర్ అభినందించారు.అంతకు ముందు పానగల్ గ్రామము ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో కొత్తగా చేరిన విద్యార్థులకు కలెక్టర్ అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పానగల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించారు. 5వ తరగతి వరకు ఉన్న పాఠశాలలో 105 మంది విద్యార్థులు ఉండటం ఇంగ్లీష్ మీడియం ద్వారా నేర్చుకున్న పాఠాలను విద్యార్థులు చక్కగా చెప్పడం పై కలెక్టర్ అభినందించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యా బోధనలు చేస్తే ఇలాంటి మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టడం, ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడటం, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ఉపాధ్యాయుడు వెంకటేష్ ను సైతం కలెక్టర్ అభినందించారు. అనంతరం పానగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. గత సంవత్సరం 10 వ తరగతిలో ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాశారు? ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు? పరీక్షలు రాసిన అమ్మాయిలు ఎక్కడ ఉన్నారు అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. అమ్మాయిలకు బాల్య వివాహాలు చేసే ప్రమాదం ఉంటుందని అందువల్ల ప్రతి అమ్మాయి జూనియర్ కళాశాలలో చేరే విధంగా చూడాలని సూచించారు.అనంతరం పదవ తరగతి అమ్మాయిలకు డిజిటల్ బోర్డు పై లెక్కలు నేర్పించారు. విద్యార్థులు అందరికీ అర్థమయ్యే వరకు లెక్కలు ఎలా చేయాలి, లాజిక్ ఎలా అర్థం చేసుకోవాలి అని బోధించారు.ఈ పాఠశాల నుండి మ్యాథమాటిక్ లో ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా విద్య బోధన చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, పి.డి డిఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ గోవింద రావు, మండల విద్యా అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 25 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులు, టి.బి నిర్మూలన, ఎ.ఎన్.సి నమోదు, పి. హెచ్.సి లలో ప్రసవాల సంఖ్య పెంచటం పై సమీక్ష నిర్వహించారు.వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులతో పాటు డయేరియా కేసులు పెరిగే అవకాశం ఉంటుందని అందువల్ల వీటిని అరికట్టడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎక్కడైతే గత సంవత్సరం డెంగ్యూ , మలేరియా, చికెన్ గునియా కేసులు నమోదు అయ్యాయో అక్కడ ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రై డే పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పాము కాటు, కుక్క కాటు వంటి ప్రమాదాలు జరిగినప్పుడు చికిత్సలు అందించే విధంగా మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. క్షయ వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, దగ్గు, జ్వరం లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి నాట్ పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా ఇప్పటికే గుర్తించిన 567 మంది వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా మందులు వేసుకునే విధంగా చూడాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎ.ఎన్.సి నమోదులు పెరిగే విధంగా చూడాలని అదే విధంగా ఎ.ఎన్.సి నమోదులు సకాలంలో జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని పేద గర్భిణులకు ప్రైవేట్ హాస్పిటల్ లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కంటి శస్త్ర చికిత్స కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో క్యాటరాక్ట్ సర్జరీలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఈ ఆసుపత్రిలో దాదాపు 50 నుండి 60 శస్త్ర చికిత్సలు జరిగాయని, ఎలాంటి ఫిర్యాదులు నమోదు కాలేదని తెలియజేశారు.జిల్లా వైద్యాధికారి డా. శ్రీనివాసులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్యశాల సుపరిండెంట్ డా. రంగారావు, ప్రోగ్రాం ఆఫీసర్లు ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ, సి. హెచ్.సి నుండి డా. చైతన్య , మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే చీకటి రోజులు...



మచిలీపట్నం, జూన్ 25,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోభారతదేశ చరిత్ర లోనే ఎమర్జెన్సీ కాలం చీకటి రోజులని,అందుకు కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలని బారతీయ జనతా పార్టీ నాయకులు విమర్శించారు.దీనిని ఎన్నటికీ దేశ ప్రజలు మరిచి పోలేరని అని అన్నారు.మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశం ప్రజాస్వామ్యం పట్ల మంచి గుర్తింపు ఉందని అన్నారు.అటువంటి దానిని కాలరాసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నని ఆరోపించారు.తన అధిపత్యం కోసం ఇందిరాగాంధి నిరంకుశంగా వ్యవహరించారని గుర్తుచేసారు.ఎందరో గొప్ప నాయకులను నిర్బంధించి,ప్రజలను సైతం హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.పత్రికారంగాన్ని సైతం తొక్కిపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అటువంటి నిరంకుశ చరిత్ర కాంగ్రెస్ పార్టీకి వుందనీ చెప్పారు.ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం ప్రపంచంలోనే మంచి గుర్తింపు వచ్చిందనీ, ప్రధాన పదవికే మోడీ వన్నె తీసుకు వచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతం వెంకట గజేంద్ర,నాగలింగం అయోధ్య రామలింగం, తోట రంగనాథ్,చలమల శెట్టి రామకృష్ణ, వై.వి.పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొండబాబు జన్మదిన వేడుకలు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 25:- నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల రాజా సత్య ప్రభ తనయుడు వరుపుల సాయి తర్షిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, ఎన్టీఆర్ వీరాభిమాని మండపాక వీర వెంకట సత్యనారాయణ ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాని శేషగిరి వర్మ, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ సారధ్యంలో ప్రత్యేక పూజలు,కేకును కట్ చేశారు.తెలుగుదేశం సీనియర్ కార్యకర్త మంగరాజుకు వైద్యం కొరకు నగదు సహాయం అందించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నగదు సహాయం చేయడం జరిగింది.తెదేపా మాజీ కార్పొరేటర్ గంగాధర్ మేనల్లుడు చింతా రమేష్ మరియు ఫౌండేషన్ ప్రతిపాడు అధ్యక్షులు అడపా జగదీష్ అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో పేదలకు 1150వ రోజు అన్నదానం,దుప్పట్లు,చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటున్న తీరు హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు మండపాక నాగబాబు ఫిరోజ్ చంద్రశేఖర్,సలీం ఆలీషా ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు కొండబాబు అభిమానులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లపై అవగాహన




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 25 :-కోర్టు వివాదాల సత్వర పరిష్కార వేదిక లోక్ అదాలత్ అని కక్షదారులు సద్వినియోగం చేసుకుంటే మంచిదని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పంతాలు పట్టింపులకు పోయి కేసులు పెట్టుకుని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అటువంటివారు రాజీమార్గంలో లోక్ అదాలత్ ల ద్వారా లబ్ధి పొందవచ్చు అని రామ0 తెలిపారు. వాకర్స్ సంగ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ రికార్డుల మూల్యంకణాన్ని పరిశీలించిన వీసీ...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 25:- ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రికార్డుల మూల్యాంకనాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ పరిశీలించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని 40 అనుబంధ విద్యా కళాశాలల మూడవ సెమిస్టర్ కు చెందిన రికార్డుల మూల్యాంకనం ప్రక్రియను యూనివర్సిటీ సెమినార్ హాలో ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీఈడీ అధ్యాపకులు ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ సమాజానికి గురువుల అందించే బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉంటుందని, గురుతర బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని విభాగాల కంటే ఎడ్యుకేషన్ విభాగానికి ఎంతో ప్రత్యేకత ప్రాధాన్యత ఉందని తెలియజేశారు. గురువులకు ఉండవలసిన మంచి లక్షణాలను తరగతి గదిలో బోధించాలని ఉత్తమ గురువుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉందన్నారు. అలాగే మూల్యాంకనానికి సంబంధించిన పలు సూచనలు సలహాలను అందించారు. విశ్వవిద్యాలయం నుండి వచ్చే ప్రతి సూచనను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డా. కె సుబ్బారావు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ

## - బాపట్ల ఎమ్మెల్యే




బాపట్ల (నిజం చెపుతా )బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బాపట్ల మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాపట్ల రూరల్ మండలం మరియు మున్సిపాలిటీ నందు 133 అంగన్ వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు, వంట పాత్రలు మరియు ఫ్రీ స్కూల్ బుక్స్ ని బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేయబడిన ఈ వస్తువులన్నిటిని ఇప్పటినుండి అంగన్వాడీ కేంద్రాల్లో ఉపయోగిస్తూ వారి బాధ్యతను స్వీకరిస్తూ అంగన్ వాడీ కేంద్ర పనితీరులను మెరుగుపరచాలని ఎమ్మెల్యే గారుపిలుపునిచ్చారు, పసిపిల్లలు పట్ల శ్రద్ధ వహించి వారి భావి భవిష్యత్తుకు మీ వంతు సహకారం ఎల్లవేళలా ఉండాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఖాతాదారులకు మెరుగైన సేవలో కాకినాడ టౌన్ బ్యాంక్

**- ఈ ఏడాది మార్చి 31కి 15.64 కోట్ల నికర లాభం**
**- 2వేల కోట్ల డిపాజిట్లు సేకరణ లక్ష్యం**
**- బ్యాంక్ చైర్మన్ రవీంద్ర వెల్లడి....**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 25:- ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలను ది కాకినాడ కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్ అందిస్తోందని ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 15.64 కోట్ల రూపాయలు నికర లాభం ఆర్జించిందని టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకుల్లో 46 బ్రాంచీలలో 1860 కోట్ల టర్నోవర్తో రెండవ స్థానంలో ఉందని వెల్లడించారు. బుధవారం టౌన్ బ్యాంక్ విలేకరులతో సమావేశం కాకినాడలోని జయా రెసిడెన్సి హెూటల్లో జరిగింది. బ్యాంక్ 46వ వార్షిక ఆదాయం వివరాలకు సంబంధించి రవీంద్ర విలేకరులకు వెల్లడించారు. ఈ ఏడాది మార్చి 31కి 1110.40 కోట్ల డిపాజిట్లు, 750.16 కోట్లు రుణాలు ఉన్నట్లు చెప్పారు. మార్చి 31 నాటికి 54 వేల 243 మంది సభ్యుల 29.37 కోట్లు వాటా ధనం కలిగి ఉందని అలాగే బ్యాంకుకు 184.56 కోట్లు సొంత నిధులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది సభ్యులకు 12 శాతం డివిడెంట్ ఇచ్చేందుకు పాలకవర్గం ఆమోదించిందని చెప్పారు. బ్యాంకు గతంలో లాగానే ఈ ఏడాది కూడా ఏ గ్రేడ్ సాధించి ముందంజలో ఉందన్నారు. బ్యాంకు డిపాజిట్లు 1000 కోట్లు దాటడంతో రిజర్వ్ బ్యాంక్ టౌన్ బ్యాంకును టైర్ త్రీ స్థాయి బ్యాంకుగా గుర్తించిందని ఇది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ తర్వాత స్థానంలో ఉందన్నారు. రెండువేల కోట్ల డిపాజిట్ల సేకరణ లక్ష్యంగా బ్యాంకు పాలకవర్గం ముందుకు సాగుతోందని రవీంద్ర వెల్లడించారు. ఖాతాదారులకు మేలైన సేవలు అందించి వారి మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ఇంకా బ్యాంకు పురోగతిపై ఆయన వివరించారు. టౌన్ బ్యాంకులో ఫోన్ పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం బ్యాంకు ఎనిమిది ఏటీఎంలు, ఒక క్యాష్ డిపాజిట్ మిషన్ ఏర్పాటు చేయగా ఆరు సొంత భవనాలు కలిగి ఉ న్నాయన్నారు. నిర్వహణలో లేని ఖాతాల సొమ్మును గత ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 2.54 కోట్ల రూపాయలను రిజర్వ్ బ్యాంకు ఖాతాకు పంపించినట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఖాతాదారులు తమ ఖాతా సొమ్మును వాపస్ చేయమని కోరితే వారి గుర్తింపును పరిశీలించి నిర్ణీత దరఖాస్తు ఆధారంగా ముందస్తుగా బ్యాంకు చెల్లింపులు చేసి ఆ మొత్తానికి తగిన ఆధారాలతో రిజర్వ్ బ్యాంక్ నుండి క్లైమ్ చేసుకుంటామని తెలిపారు. నిర్వహణలో లేని ఖాతాలను పునరుద్ధరించేందుకు తగిన ఆధారాలను తీసుకుంటామని చెప్పారు. బ్యాంకు నుండి ఏడాదికి పౌరులకు 50 వేలు, సీనియర్ సిటిజనులలో లక్ష రూపాయలు వడ్డీ తీసుకునే వారికి పన్ను మినహాయించాలని ఉన్నా వీరు 15జి లేదా 15హెచ్ ఫారాలను అందించి పొందాలన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో ఈ మినహాయింపు పొందేందుకు వ్యక్తులు ఫోన్ నెంబర్లతో పాటు ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరని నిబంధనను విధించిందని అందువల్ల ఫోన్ నెంబర్, ఆధార్ అనుసంధానం బ్యాంకు ఖాతాకు చేసుకోవాలని సూచించారు. పది, ఇంటర్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన వారికి ప్రోత్సహించే నిమిత్తం వారికి బ్యాంకు ద్వారా నగదును అందించామని, అలాగే గతంలో కోవిడ్, గతేడాది విజయవాడ ముంపునకు గురైనప్పుడు ఆర్థిక సహాయం అందించినట్లు రవీంద్ర చెప్పారు. 15 లక్షల వరకు బంగారు ఆభరణాల పైన అలాగే వ్యక్తిగతంగా రెండు కోట్లు, గ్రూపుగా మూడు కోట్ల రూపాయల రుణాలను నిబంధనలకు లోబడి ఇస్తామని రవీంద్ర చెప్పారు. కాకినాడ రామారావు పేటలోని ప్రధాన కార్యాలయంలో రెండో ఫ్లోర్ నిర్మాణం జరిగిందని అక్కడ ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ల ప్లాజా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా పెద్దాపురం, పిఠాపురం, అనకాపల్లిలలో టౌన్ బ్యాంక్ బ్రాంచ్లు చేయనున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు సుమారు 45 ఏళ్ల నుండి టౌన్ బ్యాంక్ రకరకాల సేవలందిస్తూ వారి మన్ననలను పొందుతుందని చైర్మన్ రవీంద్ర చెప్పారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఖాతాదారులకు వచ్చిన ఓటీపీ, కార్డు పిన్ నెంబర్ గాని బ్యాంక్ నుండి ఎవరు ఫోన్ చేసి అడిగినా ఆ నెంబర్లు చెప్పవద్దని రవీంద్ర సూచించారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, డైరెక్టర్లు సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, కంటిపూడి సత్యనారాయణ, అయ్యగారి వెంకటేష్, ఎండి సుధీర్ కుమార్ సీఈవో సి సుగుణ రావు, బోర్డు మేనేజ్మెంట్ సభ్యులు నల్లమిల్లి జనార్ధన రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగు దేశం పార్టీకి కొండంత అండ







## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ .

మచిలీపట్నం, జూన్ 25,నిజం న్యూస్,కృష్ణా జిల్లా బ్యూరో.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అనీ,కార్యకర్తల కష్టాన్ని తప్పకుండా గుర్తుంచు కుంటా మని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.భారత దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టిడిపికి కార్యకర్తల బలం ఉందని అన్నారు.మచిలీపట్నంలో జరిగిన టిడిపి కార్యకర్తల సమన్వయ సమావేశానికి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను పార ద్రోలిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ప్రశంసించారు.వైసిపి నాయకులు ఎన్ని కష్టాలు పెట్టినా,ఎన్ని కేసులు పెట్టినా తట్టుకొని నిలబడ్డారని కొనియాడారు.వారి అరాచక పాలనను ఎదిరించి పార్టీ కోసం నిలబడి,టిడిపి అధికారంలోకి రావటానికి శ్రమించిన ప్రతి వొక్క కార్యకర్తను తప్పకుండా గుర్తు పెట్టుకుంటామని స్పష్టం చేశారు.అధికారం ఉంది కదా అని విర్ర వేగిన వైసిపి నాయకులు నేడు ఎక్కడ వున్నారని ప్రశ్నించారు.మీసాలు మెలేసి,తొడలు కొట్టి ,శపధాలు చేసిన వైసిపి నాయకులు దిక్కులేకుండా పోయారని విమర్శించారు.అధికారం అంటే సేవచేయటమని అంతేకాని దౌర్జన్యాలు,దోపిడీలు,మర్డర్లు చేయటం కాదని ఎద్దేవా చేశారు.రాజకీయాలలో మచ్చలేని వ్యక్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పేరు ఉందని,అటువంటి నాయకుడిని ఎంతగానో హింసించారనీ ఆవేదన వ్యక్తం చేశారు.చివరకు మాకుటుంభాన్ని సైతం రోడ్డుకు ఈడ్చారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలన్న గౌరవం లేకుండా వైసిపి నాయకులు నీచాతి నీచంగా విమర్శలు చేశారని మండి పడ్డారు.అంతే కాకుండా ఎంతో మంది టిడిపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని ధ్వజమెత్తారు.వైసిపి పాలనలో అరాచకమే సాగింది తప్పితే ,ఎప్పుడైనా పరిపాలన సాగిందా అని ప్రశ్నించారు.మచిలీపట్నం లో సైతం అదే అరాచకమని గుర్తు చేశారు.మృదు స్వభావం కలిగిన కొల్లురవీంద్ర పై కూడా అక్రమంగా కేసుపెట్టి జైలుకు పంపారని గుర్తుచేశారు.మెతక మనిషిగా పేరుపొందిన మంత్రి కొల్లురవీంద్ర పై హత్య యత్నం కేసుపెట్టి,జైలుకు పంపిన ఘనత వైసిపి నాయకులకు దక్కుతుందని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర కు నారా లోకేష్ పలు సూచనలు చేశారు.మేతగ్గా ఉంటే సరిపోదని,కాస్త కఠినంగానే పరిపాలన సాగించాలని అన్నారు.జైలుకు వెళ్లిన కూడా ఎటువంటి భయం లేకుండా ,వైసిపి అరాచక పాలనను ఎదిరించి పోరాటాలు చేశాడని కొల్లురవీంద్ర ను ప్రశంసించారు.ప్రజలకు అంతా తెలుసునని,అసుర పరిపాలనకు,రామరాజ్యానికి మధ్య తేడాను గమనించారు కనుకనే వైసిపికి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా చేశారని తెలిపారు.ఆ పరిపాలనను ప్రజలు కోరుకోవటం లేదనీ,ఎన్ని కష్టాలు ఎదురైనా,ఎన్ని ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుతుందని స్పష్టం చేశారు.అధికారం అంటే అనుభవించటం కాదనీ,ప్రజలకు సేవచేయటమని అన్నారు.కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్ళి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.తొలుత మంత్రి నారా లోకేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు.గజమాలలతో స్వాగతం పలికారు.దారి పొడుగోతా పార్టీ జెండాలను ఏర్పాటు చేసారు.కార్యకర్తలు , అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావటం విశేషం.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొనకళ్ళ నారాయణ,కాగిత ప్రసాద్,వాసం శెట్టి సుభాష్,బూరగడ్డ వేదవ్యాస్,మహమ్మద్ ఇలియాస్ పాషా,మోట మర్రి బాబా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగరంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి పుట్టినరోజు వేడుకలు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 25:- ఈరోజు బుధవారం ఉదయం కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి కొండబాబు పుట్టినరోజు పురస్కరించుకొని కాకినాడ నగరంలో ఘనంగా సిటీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ కల్పనా సెంటర్లో కాకినాడ ఆరో డివిజన్ తెలుగుదేశం నాయకులు చిట్నీడి ధార ప్రసాద్ సరస్వతి ఆధ్వర్యంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పుట్టినరోజు పురస్కరించుకొని 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ నగర తెలుగుదేశం ప్రెసిడెంట్ మల్లిపూడి వీరు, కాకినాడ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, సీనియర్ తెలుగుదేశం నాయకులు టిఎన్టియుసి ప్రెసిడెంట్ గదులు సాయిబాబు ముఖ్య అతిథులుగా హాజరై కాకినాడ కల్పనా సెంటర్లో భారీ కేక్ కట్ చేసి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు గదులు సాయిబాబా మాట్లాడుతూ మన కాకినాడ సిటీ ఎమ్మెల్యే ఒక గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి. ఆయన చేసే దానాలు కూడా ఎవరికి తెలవకుండా గుప్త దానాల ద్వారా ఎంతోమందిని ఆదుకుంటున్నారని అటువంటి వ్యక్తి మన కాకినాడ ప్రజలకు ఎమ్మెల్యేగా ఉండడం మన అదృష్టమని అటువంటి వ్యక్తి అడుగుజాడల్లో మేము అందరం నడుస్తామని తెలిపారు. అదేవిధంగా ఈ రోజున మన ప్రియతమ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పుట్టినరోజే కాకుండా తెలుగుదేశం సీనియర్ కార్యకర్త ఆరో డివిజన్ తెలుగుదేశం నాయకులు చిట్నీడి దారా పుట్టినరోజు కూడా కావడం మన ధారా ఎంతో అదృష్టవంతుడని ఈ రెండు కార్యక్రమాలు ఈరోజున ఇక్కడ నిర్వహించామని పార్టీని నమ్ముకుని ఎంతో కష్టపడుతున్న చిట్నీడి దారా ని కూడా ఈ విధంగా మేము శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్, ఒమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, గంగరాజు, చింతకాయల రవి, గాదె శివరామకృష్ణ,పసుపులేటి వెంకటేశ్వరరావు, చెన్నం శెట్టి గోవిందు, పెద్ద, గంపల లక్ష్మణరావు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.